# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 100 అసోసియేట్ ఎడిటర్ : మార్పు సాయి కుమార్ పేజీలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 19 - జూలై - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై రాష్ట్రపతికి ఫిర్యాదు



**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది వెరీ బ్యాడ్ మార్నింగ్ అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

**ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని ఆరోపించింది.**

**రాష్ట్రపతి కలగజేసుకుని ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేసింది.**

మేడం ప్రెసిడెంట్.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది వెరీ బ్యాడ్ మార్నింగ్ అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వైసీపీ ట్వీట్ చేసింది. ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని ఆరోపించింది. మిగతా..2లో

**ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రునమాఫీ,**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు.**

# నేను రాజీనామాకు సిద్ధం.. నువ్వు సిద్ధమా..?

## సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్..!

ఆగస్టు 15 నాటికి రూ.2లక్షల రునమాఫీ, ఆరు గ్యారెంటీలు సంపూర్ణంగా అమలు చేసి చూపించాలని.. చేస్తే తాను పదవికి రాజీనామాకు చేసేందుకు సిద్ధమని.. లేకపోతే రాజీనామాకు సిద్ధమా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది ముఖ్యమంత్రేనన్నారు. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది మీరేనంటూ విమర్శించారు. నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాదన్నారు. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే.. మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర తదన్నారు. పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదని స్పష్టం చేశారు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు తన వల్ల మంచి జరుగుతుంది అంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడనన్నారు. ఆగష్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13హామీలు)



సంపూర్ణంగా అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేసి చూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని.. లేకపోతే రాజీనామాకు సిద్ధమా? అంటూ రేవంత్‌రెడ్డిని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హరీశ్‌రావు ప్రశ్నించారు. మిగతా..2లో

## తెలంగాణ అత్యంత భారీ వర్షాలు..



- తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు
- మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.
- వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని..

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న మిగతా..2లో

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: సీఎం చంద్రబాబు

- 4 రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.
- కుటుంబ సభ్యులకు సీఎం ఫోన్ చేసి ధైర్యం చెప్పారు.
- ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.
- ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తో కూడా మాట్లాడి పలు సూచనలు చేశారు




అమరావతి: నర్సాపురం ఎంపీడీఓ వెంకట రమణారావు కుటుంబసభ్యులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. 4 రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులకు సీఎం ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఏం చెప్పారు...ఆయన ఒత్తడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటని సీఎం అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని ఎంపీడీఓ సతీమణి సునీత తెలిపారు. ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారని వివరించారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో ఫోన్‌లో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజాయితీ పరుడు, మిగతా..2లో



## నడిరోడ్డుపై జరిగిన దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటు

అమరావతి, జూలై 18: రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యాకండపై గురువారం ట్విట్టర్ వేదికగా జగన్ స్పందిస్తూ... లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. మిగతా..2లో

## జగన్ కట్టించిన గోడ.. స్పీకర్ ఏం చేశారంటే....

ఏపీ అసెంబ్లీ కి ఉన్న రెండో గేటు ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెరిపించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి రైతుల కష్టాలు వినిపించకూడదని..

అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు,

స్పీకర్ అయ్యన్న పాత్రుడు చొరవ తీసుకుని నాడు జగన్ కట్టిన అడ్డుగోడను తొలగించారు.



అమరావతి: ఏపీ అసెంబ్లీ కి ఉన్న రెండో గేటు ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెరిపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి రైతుల కష్టాలు వినిపించకూడదని.. జగన్ ఓ నియంతలా వ్యవహరిస్తూ.. అసెంబ్లీకి అడ్డుగోడ నిర్మించారు. అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో జగన్ రెడ్డి రెండో గేటును మూసివేయించి అడ్డుగా గోడ నిర్మించారు. దీంతో ప్రజలు తమ సమస్యలను చెప్పుకోడానికి వీలు లేకుండా పోయింది. అయితే స్పీకర్ అయ్యన్న పాత్రుడు మిగతా..2లో

## విజయసాయిపై సంచలన ఆరోపణలు..




నెల్లూరు జిల్లా: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారారు. మదన్‌మోహన్ మానిపాటి అనే వ్యక్తి దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.శాంతిపై ఆరోపణలు చేశారు. ఆమె తన భార్య అని.. తాను విదేశాల్లో ఉండగా వేరొకరితో గర్భం దాల్చిందని.. దీనిపై విచారణ జరిపి.. ఆ బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలని ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. తన భార్య గర్భానికి విజయసాయి రెడ్డి, న్యాయవాది సుభాష్‌లే కారణమనే ఫిర్యాదు చేస్తూ రాసిన లేఖలో తెలిపారు. పవిత్రమైన దేవదాయ శాఖలో ఈ అపవిత్రమైన పనులేంటని మదన్మోహన్ లేఖలో ప్రశ్నించారు. దేవదాయ శాఖలోని ఉద్యోగినితో సంబంధం ఆరోపణలపై ఆయన వివరణ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయంపై విపరీతమైన చర్చ జరుగుతుండగా.. ఈ ఆరోపణలను నిరాధారమైనవని విజయసాయి రెడ్డి కొట్టిపారేశారు. రెండు రోజుల క్రితం మీడియాకు పలు విషయాలు వెల్లడించారు. ఆ సమయంలో టీడీపీ నేతలను విమర్శించారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు,మంత్రులు వరుసగా విజయసాయిక్ స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు.



## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం

- ఉత్తరప్రదేశ్‌లోని గోండా సమీపంలో రైలు పట్టాలు తప్పింది.
- ఉత్తరప్రదేశ్‌లోని గోండా సమీపంలో రైలు పట్టాలు తప్పింది.
- 14 బోగీలు పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. సమాచారం

గోండా (ఉత్తరప్రదేశ్) : ఉత్తరప్రదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని గోండా సమీపంలో రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించారు. వివరాల్లోకి వెళితే.. చండీగఢ్ నుంచి అస్సాంలోని మిగతా..2లో

# తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణా మాఫీ

- రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు.
- 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు.
- తెలంగాణ సచివాలయంలో ( గురువారం) వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులనుద్దేశించి మాట్లాడారు..

హైదరాబాద్: తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాని



## యూట్యూబర్ 'సువుక్కు' శంకర్‌కు 'సుప్రీం'లో ఊరట..!



- 'సువుక్కు' శంకర్‌కు సుప్రీంకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది.
- హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు విడుదల చేయాలని ఆదేశించింది.
- ఆర్డర్ ప్రివెంటివ్ డిటెన్షన్ కేసులకు మాత్రమే సంబంధించిందని బెంచ్ స్పష్టం చేసింది. మిగతా..2లో

## తెలంగాణ అత్యంత భారీ వర్షాలు..

మొదటి పేజి తరువాయి

వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. అలాగే, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని.. రాబోయే రెండుమూడు రోజుల్లో బలపడి వాయువ దిశగా ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక తెలంగాణలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్.. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## నడిరోడ్డుపై జరిగిన దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటు

మొదటి పేజి తరువాయి

వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకుపడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణ కాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు..

## వైసీపీ కార్యకర్త రషీద్ హత్యపై రాష్ట్రపతికి ఫిర్యాదు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి కలగజేసుకుని ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం ఉదయం వైసీపీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్ లో ఆ పార్టీ పోస్టు పెట్టింది. పల్నాడు జిల్లా వినుకొండలో వైసీపీ కార్యకర్త దారుణ హత్యను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. వెంటనే ప్రెసిడెంట్ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ విషయంలో ప్రతి భారతీయుడూ తమకు మద్దతు పలకాలని ట్వీట్ లో వైసీపీ కోరింది. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ బుధవారం దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. అయితే, ఈ హత్యకు పాతకక్షలే కారణమని పల్నాడు ఎస్పీ శ్రీనివాస్ రావు మీడియాకు వెల్లడించారు. దీనిపై వైసీపీ నేతలు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, వైసీపీ నేతలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడుతున్నారు.

## యూట్యూబర్ 'సువుక్కు' శంకర్‌కు 'సుప్రీం'లో ఊరట..!

మొదటి పేజి తరువాయి

గూండా యాక్ట్ కింద అరెస్టయి కోయంబత్తూరు సెంట్రల్ జైలులో ఉన్న యూట్యూబర్ 'సువుక్కు' శంకర్‌కు సుప్రీంకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. ప్రస్తుతం కేసును మద్రాస్ హైకోర్టు పరిశీలిస్తున్నందున మెరిట్‌పై కేసును నిర్ణయించబోమన్న జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ ఇహనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు విడుదల చేయాలని విడుదల చేయాలని ఆదేశించింది. కేసు విచారణను వేగవంతం చేసేందుకు సోమ, మంగళవారాల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ధర్మాసనం ఎదుట ఈ అంశాన్ని లేవనెత్తుతామని ఇరుపక్షాల తరఫున హాజరైన న్యాయవాదుల వాదనలను ధర్మాసనం నమోదు చేసింది. అయితే, విచారణ ఆలస్యంలో ఎవరి ప్రమేయం లేదని తాము నమ్ముతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అదే సమయంలో నిర్బంధానికి వ్యతిరేకంగా ఉన్న కేసులో హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు పిటిషనర్‌ను విడుదల చేయాలని.. ఆర్డర్ ప్రివెంటివ్ డిటెన్షన్ కేసులకు మాత్రమే సంబంధించిందని బెంచ్ స్పష్టం చేసింది. కేసు విచారణ సందర్భంగా శంకర్ గృహనిర్బంధం ఆవశ్యకతను వివరించాలని తమిళనాడు సర్కారు తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాను సుప్రీంకోర్టు కోరింది. అయితే, యూట్యూబర్ నకిలీ పత్రాలు సృష్టించి.. పలు చర్యలకు పాల్పడినట్లుగా లూథ్రా పేర్కొన్నారు. దీనికి స్పందించిన అతన్ని కోర్టు ఎలా కస్టడీలో ఎంచుతారు ? అతను దేశ జాతీయ భద్రతకు ప్రమాదకరమా? అంటూ ప్రశ్నించింది. సివిల్ వివాదం కాదని.. గృహనిర్బంధం కేసని.. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉందని.. రెండునెలలుగా నిర్బంధంలో ఉన్నాడని ధర్మాసనం పేర్కొంది. శంకర్ తల్లి తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ క్రిమినల్ కేసుల్లో బయటకు వస్తాడనే భయంతోనే యూట్యూబర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. సువుక్కు శంకర్‌పై మే 12న గూండా యాక్ట్ కింద కేసు నమోదైంది. ఈ క్రమంలో అతన్ని అదుపులోకి తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. చెన్నై పోలీసుల వివరాల ప్రకారం.. సువుక్కు శంకర్‌పై కేసు కేసులో పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో మూడు విచారణ దశలో ఉన్నాయి. రెండు కేసుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలయ్యాయి. అయితే, పోలీసులు, మహిళా పోలీసులపై అభ్యంతరకర, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన తమిళనాడు శంకర్‌పై సైబర్ క్రైం పోలీసులు ఆయనపై గూండాచట్టం ప్రయోగించారు. 'రెడ్ పిక్స్ 24ఇ7' అనే చానెల్ యజమాని ఫెలిక్స్ గెరాల్డ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శంకర్ సీనియర్ పోలీసు అధికారులు, మహిళా పోలీసు సిబ్బందిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశాడు. పోలీసులను దుష్టులు, స్త్రీలోలులుగా అభివర్ణించారు.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రైలు ప్రమాదం

మొదటి పేజి తరువాయి

దిబ్రూగఢ్‌కు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (15904) గోండా , జిలాహి మధ్యలోని పికౌరా ప్రాంతంలో పట్టాలు తప్పింది. 14 బోగీలు పట్టాలు తప్పినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో 17 మంది గాయపడినట్లు తెలుస్తోంది. 15 అంబులెన్సులు, 40 సభ్యులతో కూడిన వైద్య బృందం ఘటనాస్థలానికి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేంద్రం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ఈ ఘటనపై ఆ రాష్ట్ర సిఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాలని, గాయాలైనవారికి తగు చికిత్స నందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారంవ్యక్తం చేశారు. వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తో కూడా మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు...

## తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణా మాఫీ

### రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు.

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు. తెలంగాణ సచివాలయంలో ఈరోజు( గురువారం) వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులనుద్దేశించి మాట్లాడారు.. ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్టు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు.పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని ఉద్ఘాటించారు. ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అల్జీమర్స్ వ్యాధికి వ్యాక్సిన్!..




అల్జీమర్స్ అనేది మెదడు సంబంధిత వ్యాధి. ఇందులో ప్రజల మెదడు కణాలు దెబ్బతినడం ప్రారంభిస్తాయి. దీని కారణంగా ప్రజల జ్ఞాపకశక్తి బలహీనపడుతుంది. ఈ వ్యాధి కారణంగా ప్రజలు తమ ఇంటి అడ్రెస్ ను కూడా మరచిపోతారు. ఈ వ్యాధి కారణంగా మెదడు కుంచించుకుపోతుంది, రోగులలో ఆలోచించడం, అర్థం చేసుకోవడం,ప్రవర్తించే సామర్థ్యం కోల్పోవడం ప్రారంభమవుతుంది. అల్జీమర్స్ వ్యాధి సాధారణంగా వృద్ధులను ప్రభావితం చేస్తుంది, అయితే ఇది ఏ వయస్సు వారికైనా వచ్చే అవకాశం కూడా ఉంది. అల్జీమర్స్ వ్యాధికి మెడిసిన్స్ ద్వారా ట్రీట్మెంట్ చేస్తారు. అయితే మెడిసిన్ ట్రీట్మెంట్ తర్వాత కూడా ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయలేము. మందులు ఈ వ్యాధి వేగాన్ని మాత్రమే తగ్గించగలవు. అయితే అల్జీమర్స్ వ్యాధిని పూర్తిగా నివారించడానికి ఓ వ్యాక్సిన్ ను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై పని చాలా కాలంగా జరుగుతోంది, కానీ ఇంకా ఖచ్చితమైన ఫలితాలు వెలువడలేదు. హార్వర్డ్ హెల్త్ రిపోర్ట్ ప్రకారం.. వ్యాక్సిన్‌లను ప్రధానంగా ఇన్‌ఫెక్షన్లను నివారించడానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఇప్పుడు అవి అనేక రకాల క్యాన్సర్‌లతో సహా అంటువ్యాధులు లేని వ్యాధులకు కూడా ఉపయోగించబడుతున్నాయి. ఫ్లూ వ్యాక్సిన్ గురించి అందులో ప్రస్తావిస్తూ.. ఈ టీకా లేదా వ్యాక్సిన్ ద్వారా చాలా చిన్న ఫ్లూ వైరస్ శరీరం లోపల చొప్పించబడుతుంది, రోగనిరోధక వ్యవస్థ దానిని తొలగించడానికి కణాల ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. ఈ విధంగా వ్యాక్సిన్ సంక్రమణను తొలగించడానికి పనిచేస్తుంది. అయితే, అల్జీమర్స్ కేసు కొద్దిగా భిన్నంగా ఉంటుంది. అల్జీమర్స్ వ్యాధిలో అమిలాయిడ్-బీటా, టౌ అణువులు పెరుగుతాయి. ఇవి మెదడు కణాలను దెబ్బతీయడం ప్రారంభిస్తాయి. దీని నుండి రక్షించడానికి ప్రస్తుతం 9 వ్యాక్సిన్ల ట్రయల్స్ కొనసాగుతున్నాయి. ఈ వ్యాక్సిన్‌ల ట్రయల్ అల్జీమర్స్ వ్యాధి ఉన్నవారిపై లేదా ప్రీ-అల్జీమర్స్ వ్యాధి ఉన్నవారిపై కొనసాగుతోంది. రోగనిరోధక వ్యవస్థ మెదడులో నిక్షిప్తమైన అమిలాయిడ్-బీటా, టౌ అణువులను నాశనం చేసే విధంగా ఈ టీకాలు తయారు చేయబడుతున్నాయి. వీటిలో చాలా వరకు ఇంజెక్షన్ ద్వారా నిర్వహించబడతాయి, అయితే హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో నాసికా వ్యాక్సిన్ కూడా పరీక్షించబడింది. శాస్త్రవేత్తల ప్రకారం ప్రస్తుతం ట్రయల్‌లో ఉన్న అల్జీమర్స్ వ్యాక్సిన్ ప్రభావవంతంగా ఉంటుందా లేదా అనేది కొన్ని సంవత్సరాలలో తెలుస్తుంది. వాస్తవానికి, అల్జీమర్స్ వ్యాధి లక్షణాలు వ్యాధి వచ్చిన చాలా సంవత్సరాల తర్వాత వ్యక్తులలో కనిపిస్తాయి, అటువంటి పరిస్థితిలో సరైన సమయంలో దానిని గుర్తించడం సవాలుగా ఉంటుంది. ప్రస్తుతం ట్రయల్ దశలో ఉన్న వ్యాక్సిన్‌ల గురించి ఏదైనా చెప్పడం చాలా తొందర పాటే అవుతుంది, ఎందుకంటే అల్జీమర్స్ వ్యాధికి వ్యాక్సిన్ అభివృద్ధి చెందడానికి దశాబ్దాలు కూడా పట్టవచ్చున్నారు. అయితే, భవిష్యత్తులో అల్జీమర్స్ కి వ్యాక్సిన్ తప్పక అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉందన్నారు.

# రైతులకు కొత్త రుణాలివ్వండి

- రుణాల మంజూరులో ఉదాసీనత తగదు- రుణమాఫీ డబ్బులను ఇతర అప్పులకు జమ చేయొద్దు
- లీడ్ బ్యాంక్ పెద్దన్న పాత్ర పోషించాలి
- రూ.రెండు లక్షలకు పైబడిన రుణాలను రికవరీ చేసుకోవాలి
- ఏకకాలంలో రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయం

: బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




రైతుల రుణమాఫీ కింద మంజూరైన నిధులను జమ చేసిన తర్వాత రైతులకు కొత్త పంట రుణాలివ్వాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. రుణమాఫీ డబ్బులను ఇతర అప్పులకు జమ చేయొద్దని సూచించారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రుణాల మంజూరులో ఉదాసీనత తగదని బ్యాంకర్లను కోరారు. రెండు లక్షలకు పైబడిన రుణాల రివకరీ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని కోరారు. రుణమాఫీ అమలు, కొత్త రుణాల మంజూరుతోపాటు సాంకేతిక సమస్యల వల్ల రుణం మాఫీ కాకపోవడం వంటి సమస్యల విషయంలో లీడ్ బ్యాంక్ పెద్దన్న పాత్ర పోషించాలని ఆదేశించారు. రైతుల రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకు ఆవరణలో బ్యాంకర్లు సంబరాలు నిర్వహించి కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. గురువారం హైదరాబాద్లోని ప్రజాభవన్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశాన్ని నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదని వివరించారు. 'ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. 11 లక్షలకుపైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేశాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు ఉన్న రుణాలకు, ఆ తర్వాత రూ.2లక్షల రుణాలకు నిధులు విడుదల చేస్తాం. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని బ్యాంకర్లకు సూచించారు. రూ.2 లక్షల వరకు రుణాలు పొందిన రైతులకు బీమా వర్తిస్తుం దన్నారు. రైతుల రుణమాఫీ అనే తమ ఎన్నికల వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో నెరవేరుస్తున్నదని చెప్పారు. విడుదలైన నిధులను రైతుల రుణాల మాఫీకే కచ్చితంగా వినియోగించాలని పునరుద్ఘాటించారు. అధికారంలోకి రాకముందు రేవంత్రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా, తాను సీఎల్పీ నేతగా రుణమాఫీ హామీపై సంతకం చేసి ఎన్నికల ప్రచారానికి వెళ్లామని గుర్తు చేశారు. రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షల బ్యాంకు ఖాతాల్లో రూ.31,000 కోట్లు జమ చేస్తుందని ఆయన వెల్లడించారు. భారత దేశ బ్యాంకింగ్ చరిత్రలో ఒకేసారి ఇంత భారీ మొత్తం రికవరీ కావడం ఇదే తొలిసారి అని భట్టి అభిప్రాయపడ్డారు. కార్పొరేట్ బ్యాంకింగ్ రంగంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో బ్యాంకులు ఒక్కసారిగా రికవరీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బ్యాంకింగ్ రంగానికి భారీ ప్రోత్సాహకమని పేర్కొ న్నారు. రుణమాఫీపై రైతులు పండుగ చేసుకున్నట్లే, బ్యాంకర్లు కూడా ఈ వేడుకను జరుపు కోవాలని సూచించారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. రాష్ట్ర జీఎస్ జీడీపికి వ్యవసాయ రంగం 16.5 శాతం దోహదపడిందన్నారు. జనాభాలో 45 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని గుర్తు చేశారు.

# రైతు రాజుగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం




తుర్కపల్లి, జూలై 18: ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజుగా చూడాలనే గొప్ప లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు రుణమాఫీ పథకమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రైతు సంబరాల్లో భాగంగా రైతులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, వరంగల్ డిక్లరేషన్ ద్వారా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఒకే సారి రూ.2లక్షల రూపాయల రుణమాఫీ చేయడం దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకోని సాహసోపేతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ అప్పచెబితే కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ చేసిన అప్పులు తీర్చుతూ, వడ్డీ కడుతూ రూ.61లక్షల కోట్ల తో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. అందులో రూ.31వేల కోట్లు రైతులకే వెచ్చించిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఆరు నెలల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందన్నా రు. మహిళల ఆత్మగౌరవం కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్ సౌకర్యంతో 63కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణించారని, అందుకు ప్రభుత్వం రూ.2.153లక్షల కోట్లు ఆర్టీసీకి కేటాయించిందన్నారు. 40లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చేందుకు రూ.168కోట్లు ఖర్చు చేసిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను 46లక్షల మందికి ఇచ్చేందుకు రూ.168కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.680కోట్లు చెల్లించగా, 40లక్షల మం ది లబ్ధి పొందారన్నారు. ఆగస్టు 15 లోగా రూ.2లక్షల రుణమాఫీ ఏక కాలంలో అవుతుందన్నారు. కార్యక్రమంలో సింగిరెడ్డి నర్సింహరెడ్డి, సురేశ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్యాంసుందర్, ఏడీఏ పద్మావతి, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీడీవో ఝాన్సీలక్ష్మీబాయి, ఏవో దుర్గేశ్వరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రతిపక్షాలకు చెంపపెట్టు : ఎమ్మెల్యే కుంభం

వలిగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ ప్రతిపక్ష పార్టీలకు చెంపపెట్టు లాంటిదని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే.జెండగేతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. మూడు వాయిదాల్లో రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ రాహుల్ గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీఏ దేవ్‌సింగ్, మండల వ్యవసాయ అధికారి అంజాని దేవి, మండల్ స్పెషల్ ఆఫీసర్ జగన్ ఆనంద్‌రావు, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు, మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, ఉమబాల్‌నర్సింహ, నాయకులు కుంభం విద్యసాగర్‌రెడ్డి, వెంకటపాపిరెడ్డి, తుమ్మల యుగేందర్‌రెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, బదుగు సత్యనారాయణ, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, గరిసే రవి, పల్సం సతీష్, వంగాల అశోక్, రామ్‌రెడ్డి, నాగేశ్వర్, లింగయ్య, సహదేవ్, సంజీవరెడ్డి, పాల్గొన్నారు.

రుణ మాఫీతో రైతుల హర్షం

మోత్కూరు: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.1లక్ష వరకు ఉన్న రుణాలను గురువారం మాఫీ చేసింది. గురువారం సాయంత్రం రుణమాఫీ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసింది. జిల్లాలో తొలి దఫా 36,483మంది రైతులకు రుణమాఫీ జరిగింది. ఓ వైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండటం, అటు ప్రభుత్వం రుణమాఫీకి శ్రీకారం చుట్టి రూ.1లక్ష వరకు రుణాలు మాఫీ చేయడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బ్యాంకులో రుణాలు తీసుకుంటే 11శాతం వడ్డీ ఉంటుంది. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పోగా రైతులకు పావలా వడ్డీకే రుణాలు లభిస్తాయి. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లితే 24శాతం, అంతకు పైగా వడ్డీ ఉంటుంది. ప్రభుత్వ రుణమాఫీతో రుణ విముక్తులు కావడంతోపాటు వ్యవసాయ పెట్టుబడులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా తిరిగి తక్కువ వడ్డీకి బ్యాంకులో రుణం తీసుకునే అవకాశం లభిస్తుందని రైతులు ఆనందపడుతున్నారు.


### రుణ మాఫీతో సంతోషంగా ఉంది : బుంగపట్ల ప్రభాకర్, రైతు, మోత్కూరు

నాకు ఒక ఎకరం భూమి ఉంది. వ్యవసాయ పెట్టుబడి కోసం ఏపీజీవీబీ మోత్కూరు బ్రాంచ్‌లో 2019 డిసెంబరులో రూ.30వేలు అప్పు తీసుకున్నా. కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్షలోపు రుణాలు మాఫీ చేస్తామనడంతో నా రుణం మాఫీ అవుతుందని చెల్లించలేదు. ఆ ప్రభుత్వంలో నా అప్పు మాఫీ కాలేదు. ఆ అప్పు వడ్డీతో కలిపి ఇప్పుడు రూ.52వేలు అయ్యింది. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో నా అప్పు పూర్తిగా మాఫీ అయ్యింది. సంతోషంగా ఉంది

## జగన్ కట్టించిన గోడ.. స్పీకర్ ఏం చేశారంటే....

మొదటి పేజి తరువాయి

చొరవ తీసుకుని నాడు జగన్ కట్టిన అడ్డుగోడను తొలగించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ గేట్లు తెరిచే ఉంచాలని, రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నది ప్రజా ప్రభుత్వం అని స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు జులై 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రెండు రోజుల క్రితం అమరావతిలో సీఎం నారా చంద్రబాబు అధ్యక్షత జరిగిన కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఈ సమావేశాల్లో ఓటు ఆన్ అకౌంట్ పెట్టాలా? లేకుంటే ఆర్డినెన్స్ పెట్టాలా.. అనే అంశంపై ఈ భేటీలో కీలక చర్చ జరిగింది. అయితే మూడు రోజుల పాటు ఈ అంసెబ్లీ సమావేశాలు జరగనున్నాయని సమాచారం. గవర్నర్ ప్రసంగంతో ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇక శ్వేత పత్రాల ప్రస్తావనను సైతం అసెంబ్లీలో తీసుకురావాలని కేబినెట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే కొత్త ఇసుక విధానానికి సయితం పచ్చ జెండా ఊపింది. అదే విధంగా పౌర



సరఫరాల శాఖ రూ. 2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి సైతం మంత్రి వర్గం ఆమోదించింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3,200 కోట్ల రుణానికి వ్యవసాయ, సహకార కార్పోరేషన్‌కు ప్రభుత్వ గ్యారెంటీకి కూడా కేబినెట్ ఆమోదించింది.

# తిమ్మరాజు చెరువుకు నీరు విడుదల

## ఏలేరు జలాశయం గేటు ఎత్తి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, **జూలై 18 జనం రిపోర్టర్ :** నగర పంచాయతీలో గల ఏలేరు జలాశయం గ్యాప్ నెంబర్ 6 ద్వారా తిమ్మరాజు చెరువు కి వంద క్యూసెక్కుల నీటిని ఏలేరు జలాశయం నుండి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇరిగేషన్ అధికారులు గురువారం విడుదల చేశారు.అనంతరం తిమ్మరాజు చెరువు నుండి సుమారు 6500 ఎకరాలరైతుల పంట కాలువలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నీరు విడుదల చేశారు.ఈ నేపథ్యంలో రమణయ్యపేట నుండి జె.అన్నవరం వరకు అద్వాన స్థితిలో ఉన్న ఆర్. అండ్. బి. రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు.సంభధిత ఆధికారులను తక్షణమే రోడ్డు మరమత్తు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి పెంటకోట మోహన్,చిక్కాల లక్ష్మణరావు,బుద్ధ ఈశ్వరరావు,యాళ్ల జగదీష్,జిగటాపు సూరిబాబు,పసల సూరిబాబు,బస్సా ప్రసాద్,బీజేపీ, జనసేన టీడీపీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ



ఏలేశ్వరం, **జూలై 18 జనం రిపోర్టర్ :** ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ బుధవారం నగర పంచాయతీ ఏలేశ్వరం, కుమ్మరి వీధిలో, రెవరెండ్ సత్యానందం చర్చి నందు పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యుల ఆధ్వర్యంలో ఈనూతన కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్. విజయబాబు,ఎం. యాకోబు, జోసెఫ్ ఆంధ్రూస్ పాల్గొనగా వీరి సమక్షంలో ప్రెసిడెంట్గా రెవరెండ్ ఎం. సత్యానందం, వైస్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ పి మద్యస్(పాపారావు), సెక్రటరీగా పి ఆనంద్ పాల్ రెడ్డి,జాయింట్ సెక్రటరీగా పి రాజు, ఆమోస్ రాజు, ట్రెజరర్ గా ఎస్.ప్రభుదాస్, జాయింట్ ట్రెజరర్ గా ఎస్. కె. సలోమాన్, కార్యవర్గ సభ్యులుగా మరి కొంతమందిని ఎన్నుకోవడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ విజయబాబు మండలంలోని చర్చిలు వాటి నిర్వాహకులైన పాస్టర్లను ఉద్దేశించి మాట్లాడారు.

# హెల్మెట్ ధరిద్దాం ప్రాణాలు కాపాడుకుందాం




ప్రత్తిపాడు, **జూలై 18 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రాష్ట్ర హైకోర్టు మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు హెల్మెట్ ధరించండి ప్రమాదాలు అరికడదాం అనే నినాదంతో ప్రతిపాడు కోర్టు నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ కాటం భాను పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర నాయకులు బుగత శివ బార్ అధ్యక్షులు కుక్కుటేశ్వరావు మీడియాతో మాట్లాడారు ప్రయాణం చేసేటప్పుడు అతివేగం వలన ప్రమాదాలు జరగడం వలన కుటుంబాలకి దూరమైపోతున్నారని ప్రధానంగా లైసెన్స్ లేని ప్రయాణం నేరం సీటు బెల్టు ధరించి కారు నడపాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బుగత శివ అన్నారు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ తరపున వేగం వద్దు ప్రాణం ముద్దు సామాజిక భద్రత అందరి బాధ్యత అని ఆయన కోరారు

# ఉపొంగి ప్రవహించింది అన్నవరం వాగు

## - నిలిచిపోయిన రాకపోకలు



వి.ఆర్.పురం **జూలై 18 జనం రిపోర్టర్ :** ఎడతెరిపి లేని వర్షాలు మన్యం వాసులను అతలాకుతలం చేస్తున్నాయి. గురువారం ఒక్కసారిగా కురిసిన భారి వర్షం కారణంగా మండలం లోని పలు గ్రామాల్లో కల్వట్లు ఉపొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు జలమ యమయ్యాయి. జనజీవనం స్తంభించిపోయింది. రోడ్డు మార్గాలు గుంతలు నీటి తో నిండి చెరువులు తలపించాయి ఉన్నాయి. వి.ఆర్. పురం చింతూరు రహదారి పై ఉన్న అన్నవరం వాగు, మొద్దులగూడెం సీతం పెట్ కల్వర్టు పొంగి ప్రవహించింది దీంతో రాకపోకలు స్తంభించాయి. అనేక పనులపై మండల కేంద్రం కి వచ్చిన ప్రజలు, వాహనాలు వాగు దగ్గర నిలిచి రహదారి కిటకిటలాడింది . వాగు పొంగడం తో ఉమ్మడివరం, పెదమట్టపల్లి, చింతరేగుపల్లి తో సహా పలు గ్రామాలు సత్సంబంధాలు తెగిపోయాయి.

## వరినారు ఎక్కువ రోజులు నీట మునగకుండా

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని

## మండల వ్యవసాయ అధికారి జ్యోతి



ఏలేశ్వరం, **జూలై 18 జనం రిపోర్టర్ :** రాబోయే రెండు రోజుల్లో అల్పపీడనం వలన వర్షాలు పడే అవకాశం ఉన్న కారణంగా సార్వా నారుమడి,ఆకుమడి దశలో ఉన్న వరి పంట కొసం చల్లిన విత్తనాలు 2,3 రోజుల వయసులో ఉన్నప్పుడు, మూడు రోజుల కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గి పోతుందని ఏలేశ్వరం మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి తెలిపారు. కాకినాడ జిల్లాలో గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వివిధ దశలలో ఉన్న వరి పంట కొన్ని ప్రాంతాల్లో ప్రభావానికి గురవడం జరిగిందని,ఈ దశలో వీలైనంత తొందరగా నీటిని పూర్తిగా బయటకు తీసివేయడం వల్ల విత్తనం కోర గాలిపోసుకొని ఎటువంటి నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు.అలా కాక నీరు తీయడానికి వీలు లేక మొలక దెబ్బతింటే తిరిగి విత్తనం చల్లుకోవలసిన అవసరం ఏర్పడుతుందన్నారు .విత్తిన7నుండి 30రోజుల మధ్యలో నారుమడి 5 రోజుల కన్నా ఎక్కువగా నీట మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి నారు నీట మునిగిన 5 రోజుల లోపు, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేలా చేయాలన్నారు. నష్ట నివారణకు నీటిని తీసివేసిన తరువాత 5 సెంట్ల నారు మడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవడం వలన కొత్తఆకు వచ్చి ఊడ్పుల సమయానికి అందుతుందని,అంతేకాక అధిక వర్షాలకు నారు మడి దశలో పంట తెగుళ్ళ బారిన పడకుండా, నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కు కున్న తరువాత లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం లేదా రెండు గ్రాముల కార్బెండిజం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమమందు గానీ కలిపి పిచికారి చేయాలని తెలిపారు.పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లైతే, నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువాత ఎకరాకు 20 కిలోల యూరియా,20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ అదనంగా వేసుకోవాలని,ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుందని,మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగుళ్ళు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజం కలిపి పిచికారీ చేసి రైతులు మంచి దిగబడి పొందాలని ఏ.ఒ పిలుపునిచ్చారు.

# నాయకులలకు పదవులు వస్తే వాళ్ల మెప్పుకోసం

-రహదారి పై ప్రయాణించే వాహనదారుల ప్రాణాలు,

-వాళ్ల బ్యానర్లకు కటౌట్ లకు బలి కావాల్సిందేనా..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, **జూలై 18 జనం రిపోర్టర్ :** చందానగర్ జిహెచ్ఎంసి కార్యాలయం దగ్గర జాతీయ రహదారి 65, లో అకస్మాత్తుగా ఒక పెద్ద కటౌట్ పడిపోయింది అదృష్టం కొద్ది ఆ సమయానికి వాహనదారులు ఎవరు లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణనాష్టం జరగలేదు, ఇది ముమ్మాటికి శేర్లింగంపల్లి చందానగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 21, అధికారుల నిర్లక్ష్యం, అని ఎవరి మెప్పు కోసం జిహెచ్ఎంసి అధికారులు ఇలాంటి చర్యలకు కొమ్ము కాస్తున్నారు, అంటూ వాహనదారులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నాయకులకు ప్రభుత్వాలకు ప్రజల ప్రాణాల పట్ల బాధ్యత లేదా, ఎన్నికల సమయంలో ఇంటింటికి గడప గడపకి రోడ్డు రోడ్డు వీధి వీధి తిరిగి ఓట్లు అడుక్కున్న సందర్భాన్ని మరచిపోతారా, తర్వాత అదే రోడ్లపై పెద్ద పెద్ద కటౌట్లు పెట్టి ప్రజల ప్రాణాన్ని హరిస్తారా, సందేహం లేకుండా అలాగే అనిపిస్తున్న వైనం శేరిలింగంపల్లి చందానగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 21, పరిధిలో గల జాతీయ రహదారి 65,కి ఆనుకొని నిలబెట్టిన పెద్ద పెద్ద కటౌట్లు వాటిలో ఒకటి అకస్మాత్తుగా పడిపోవడంతొ వాహనదారులు స్థానికులు భయాందోళనకు గురయ్యారు, ఒకరి అభినందనలు పొందడం కోసం రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారుల ప్రాణలు పోయిన పర్వాలేదా, ఇలాంటి చర్యలపై జిహెచ్ఎంసి అధికారులు కళ్ళు మూసుకుని విధులు నిర్వహించే విధానం రామ్ రామ్ సత్య హై అన్న శేవయత్రలో వినిపించే ఆ నాలుగు పదాలె గుర్తొస్తున్నాయి, రోడ్లపై ఉండే ఓడింగ్స్, ఫ్లెక్సీలు, కటౌట్ల, ద్వారా ఊహించని ప్రమాదాలు చాలా జరిగాయి, వాటి కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు జాతీయ మరియు ప్రధాన రహదారులపై ఎలాంటి ఫ్లెక్సీలు కటౌట్లుగానీ అనుమతులు లేని ఓడింగ్స్ పెట్టకూడదని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ గాలికి ఎగిరి ప్రజల మీదపడే ఫ్లెక్సీలు కటౌట్ల రూపు దాల్చింది, అనడానికి ఎలాంటి సందేహం లేదు అన్నట్లు , జాతీయ మరియు ప్రధాన రహదారులపై , బర్త్డేలకు బ్యానర్లు , నాయకుల జయంతులకు బ్యానర్లు, శ్రద్ధాంజలి బ్యానర్లు, పదవులు వచ్చిన బ్యానర్లు, పోయిన బ్యానర్లు, పార్టీలు మారిన బ్యానర్లు, చివరకు ప్రజాధనంతో అభివృద్ధి పనులు ప్రారంభించిన బ్యానర్లు, ఇవన్నీ తెలుసుకోవడానికి వాళ్లకి చుట్టాలు ఉందరా, జాతీయ మరియు ప్రధాన రహదారులు, వాళ్ల చుట్టాల, ఇక్కడ బ్యానర్లు కటౌట్లు పెట్టకపోతే విల చుట్టాలకు అనుచర గణానికి తెలియదా లేదా అంగీకరించరా, అంటున్న స్థానికులు వాహనదారులు...




# ఫిర్యాదు కథనాలు మేరకు స్పందించిన ఆర్డిఓ - ఎమ్మార్వో

## - అధికార యంత్రాంగం చర్యలు

## - తీసుకుంటాం రైతులకు గ్రామస్తులకు హామీ





ఆమదాలవలస **జూలై 18 జనం రిపోర్టర్ :** శ్రీకాకుళం రూరల్ మండలంలోని చింతాడ రెవిన్యూ పరిధిలోని పురపాలక సంఘంలోని ఆరో వార్డు సప్త పుర పరిధిలో ఉన్న కాలింగ మన్నయ్యపేట గ్రామంలోని 5.60 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న చొక్కాకుల బంద ను ఈరోజు ఆర్డిఓ ఎమ్మార్వోకి గతంలో రైతులు ఫిర్యాదు మేరకు పేపర్లో వరుసుగా కథనాల మేరకు ఈ రోజు చొక్కా కుల బంధ ను పరిశీలించారు. 290సర్వే నెంబర్ గల ప్రభుత్వం స్థలం 5.60 ఎకరాల్లో సెంటు కూడా లేకపోవడంతో ఒక్కసారి అవాక్కయ్యారు . గత ఎన్నాళ్ళగా జరుగుతుందని రైతులకు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమాచారం మేరకు వెంటనే ఆర్డీవో అధికారి విఆర్ఓ కి ఎవరు రెవరు ఆక్రమించుకున్నారో వాళ్ల పేర్లు నివేదికతో పంపిస్తే అధికారా యంత్రాంగం మరియు పోలీస్ యంత్రాంగం సమక్షంలో ఆక్రమణ తొలగిస్తామని రైతులకు గ్రామస్తులకు హామీ ఇస్తూ తెలియజేశారు. అలాగే ఎమ్మార్వో బి వి రాణి పరిశీలన మేరకు ప్రభుత్వ స్థలం సెంటి మిగిల్చకుండా ఆక్రమించారని. అక్రమ దారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తొలగింపు చర్యలు తీసుకుంటామని రైతులకు సకాలంలో సాగు నీరు అందిస్తామని. రైతులకు తెలియజేస్తూ అందులో భాగంగా గ్రామస్తులకు తెలియజేస్తూ గ్రామంలో ఉన్నటువంటి డ్రైనేజీ మురికి నీరు చొ క్కా కుల బంధ కు తరలించాలని మున్సిపల్ కమిషనర్ కు చర్యలు చేపట్టమని ఆదేశిస్తామని అని అన్నారు. ఎవరైనా కుటుంబాలు దౌర్జన్యం దిగితే అధికార పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం స్థలం పరిశీలనలో ఆర్డీవో సిహెచ్ రంగయ్య ఎమ్మార్వో బి వి రాణి. మండల సర్వేయర్ చల్ల రఘు వీఆర్వో చంద్రశేఖర్ సచివాలయం సెక్రటరీ ఏ .ఉమామహేశ్వరరావు . ప్లానింగ్ సెక్రెటరీ చైతన్య మహిళా పోలీస్ తో పాటు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకయ్య స్వామి గుడి వారి సహకారంతో

# నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి **జూలై 18 జనం రిపోర్టర్ :** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము సైతం అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు పొదిలి వెంకయ్య స్వామి గుడి నిర్వాహకులు మోహన్ మురళి మరియు చంద్రశేఖర్ గారు వందమందికి భోజనం ఫౌండేషన్ సభ్యులకు అన్ని ఇవ్వడం జరిగింది ఆ భోజనాన్ని పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో పేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ వివాహాది శుభ కార్యాలయాలకు మిగిలిన భోజనాన్ని 8500009928 నెంబర్ కి కాల్ చేసి అందించినట్లయితే ఆ భోజనాన్ని తగిన సమయంలో మీ పేరు మీదే అందజేస్తామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఒసిపి -2 ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి, పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలి....

## -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** ఒసిపి -2 ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలనీ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, శ్రీను బాబు , మినిమం వెజ్ బోర్డు చెర్మెన్ జనక్ ప్రసాద్ ఆరీ-3 పరిధిలోని ఓసీపీ-2లో మట్టికుప్పలు మీదపడి ఇద్దరు కార్మికులు మృతిచెందడం బాధాకరమని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. పైప్లైన్ మరమ్మతులు చేస్తుండగా మట్టికుప్పలు మీద పడి ఫిట్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ విద్యసాగర్ మృతిచెందడం బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులను ఏరియా హాస్పిటల్ లో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ , కనీస వేతనాల సలాహా మండలి ఛైర్మెన్ జనక్ ప్రసాద్ లతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన శ్రీను బాబు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మరో కార్మికునికి తీవ్ర గాయాలు కాగా వారిని స్థానిక గోదావరిఖని లోని సింగరేణి ఏరియా ఆసుపత్రి చేర్చగా, వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బార్డర్ లో సైనికులతో సింగరేణి కార్మికులు సమానం, బార్డర్ లో వాళ్లు మన దేశాన్ని కాపాడితే ఇక్కడ మనకు సింగరేణి కార్మికులు వెలుగునిస్తున్నారు. అక్కడున్న సింగరేణి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఓసిపి 2 ప్రమాద కారకుల పై చర్యలు తీసుకోవాలి...

-సింగరేణి లో జరుగుతున్న ప్రమాదాలపై

రేపు హైదరాబాద్లో జరిగే రక్షణ సమావేశంలో నిలదీస్తాం....

-ఏఐటీయుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్....



రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** సింగరేణి ఆర్జీ త్రీ ఏరియా లోని ఓసిపి 2 లో జరిగిన ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఓసిపి 2 లో జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం ,గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మృతి చెందిన కార్మికుల పార్థీవ దేహాలను సందర్శించి, నివాళు లు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. సింగరేణి యాజమాన్యం వైఫల్యం వల్లే ఓసిపి 2 లో ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్లో జరిగే రక్షణ సమావేశంలో ఏఐటియుసి గా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి న్యాయం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రమాదం లో మృతి చెందిన కార్మికులకు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికుల కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, ఏఐటియుసి నాయకులు జూపాక రాంచందర్, ఎం.ఆర్.సి.రెడ్డి, జీగురు రవిందర్, సాంబశివరావు, మాదన మహేష్, పర్లపెల్లి రామస్వామి, పి.నాగేంద్ర కుమార్ , గుర్రం ప్రభుదాస్, ఏలేశ్వరం సత్యనారాయణ, బండి మల్లేశ్, తాని రాజబాబు, బిట్టు వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, ఎర్రగొల్ల చేరాలు, పెరుమాండ్ల రమేష్ గౌడ్, కొరిమి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ప భుత్వం...

-గోదావరిఖని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు....

-ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్...



రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** రైతు పంట పథకం రుణమాఫీ 2024 మారదర్శకాలు విడుదల చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ,రాష్ట్ర మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడాన్ని స్వాగతిస్తూ, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ అనిల్ కుమార్, కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్ని సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తాము ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. రుణమాఫీ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రుణమాఫీ పంపిణీ చేస్తే రాజీనామా చేస్తానని ప్రకటించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులుపాల్గొన్నారు.



## ఏక కాలంలో రుణమాఫీ తో

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



చొప్పదండి, **జూలై 18 జనం రిపోర్టర్ :**తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నేరవేర్చూ వస్తుంది.హామీలలో భాగంగా రైతు రుణమాఫీని ఏక కాలంలో చెల్లించడానికి ముందుకొచ్చింది.గురువారం సాయంత్రం 4 గం.లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ ఋణాలను చెల్లించడానికి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్ల పంపిణి చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు ఋణమాఫీ ప్రక్రియను మాట ఇచ్చిన కన్నా ముందే లక్షలోపు వ్యవసాయ ఋణాలను మాఫీ ప్రక్రియ అమలు చేయడం చూస్తుంటే రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు.త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రేణులు,గుర్రం నీరజ, పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పురం రాజేశం, పెరుమాండ్ల గంగయ్య,కడారి శంకర్,కనుమళ్ల రాజశేఖర్,మావూరపు రాములు,పాషా,నిట్టు వేణు,బూమల్ల చిన్న కనుకయ్య తధితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ వారి ఆధ్వర్యంలో అనాధలకు అల్పాహార అందజేత.




పొన్నూరు జూలై 18 జనం రిపోర్టర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ వారి ఆధ్వర్యంలో ఫీడ్ ద హంగర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సాయి నగర్ లోని శిరిడి సాయి మందిరం వద్ద గురువారం 25 మంది అనాధలకు అల్పాహారం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నరసింహ చారి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారిని ఆదుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఉత్తమమని భావించి అనాధలకు ప్రతినిత్యం ఆహారాన్ని అందించేందుకు క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ సభ్యులు లయన్ శర్మ, లయన్ కిషోర్, లయన్ ఓంకార్ నాథ్, హరినాథ్ కే .సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన...

### -చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు...

### -గోదావరిఖని ఏసీపీ రమేష్...






రామగుండం జూలై 18 జనం రిపోర్టర్ : తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ అవగాహన దినోత్సవం కార్యక్రమం లో భాగంగా,గురువారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకతీయ జూనియర్ కాలేజీ లో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఏసీపీ అన్నారు. విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దు అని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసుకోవొద్దు అని చెప్పారు. అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. కాలనీ, గ్రామంలో ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. అవగాహనా కార్యక్రమంలో 400 మంది కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఈ రోజు చిరస్థాయిగా నిలిచిపోతుంది- నీలం మధు ముదిరాజ్.



జిన్నారం జూలై 18 జనం రిపోర్టర్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణమాఫీ ప్రారంభించారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు,ఈ సందర్భంగా జిన్నారం మండలం సోలక్పల్లి రైతు వేదికలో సంబరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారితో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఏడుపాయల దుర్గమ్మ పై ఒట్టు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రుణమాఫీ పక్కాగా అమలు చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి, సంక్షేమాని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని వెళతామన్నారు అలాగే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ గార్లను కలుపుకుని పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి అనిల్ కుమార్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండలాధ్యక్షులు వడ్డె కృష్ణ, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, విజయ్ కుమార్,ప్రభాకర్,మహేష్,శ్రీనివాస్, మాణిక్ రావు, వెంకటేశ్, శ్రీశైలం, భాస్కర్, మల్లేష్, గణేష్, సత్యా నారాయణ,మల్లేష్, స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం వాగు ను సందర్శించిన జమాల్ ఖాన్



వి.ఆర్.పురం, జూలై 18 జనం రిపోర్టర్ : చింతూరు ఏజన్సీ లోని చింతూరు కూనవరం,వి.ఆర్ పురం ఎటపాక మండలాల్లో తుఫాను కారణంగా ఉదయం నుండి ఎడతెరపి లేని వర్షం కురుస్తుండటంతో వాగులు పొంగడంతో అన్నవరం వద్ద ఎదురు వాగు వంతెన పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందనీ తెలుసుకుని అన్నవరం వాగును స్వయంగా ఆయనే వెళ్లి సందర్శించారు. వాగు పొంగి వంతెన పై నుండి వరద ఉధృతిగా ఉండటంతో చాలా గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి.అన్నవరం వాగు వద్ద ఆగిపోయిన బాధితులతో ఆయన మాట్లాడారు. అవసరాల నిమిత్తం మండల కేంద్రాలకు వచ్చిన వారు వాగు పొంగడంతో చాల ఇబ్బంది పడుతున్నారని తెలుసుకుని వారికి అరటి పళ్ళు,బిస్కెట్ ప్యాకెట్స్ తెప్పించి ఇచ్చారు . ఆనంతరం ఆయన వారితో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తూ తూ మంత్రంగా తాత్కాలిక వంతెన వేసి ప్రజలని ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని మన ప్రభుత్వం దృష్టికి శాశ్వత పరిష్కారం దిశగా పై అధికారులు,నాయకులు దృష్టికి గ్రామాల ప్రజల సమస్యను తీసుకు వెళ్లి వంతెన నిర్మాణం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. మరో ప్రక్క గోదావరి నది భద్రాచలం వద్ద అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో వరద గురించి మాట్లాడుతూ ఎప్పుడు వరద మళ్ళీ వచ్చి ముంచేస్తుందో అని భయం గుప్పెట్లో ఉన్న ప్రజలు అధైర్య పడవద్దు అని వారికి మేము అండగా ఉంటాం అని మన ప్రభుత్వం ద్వారా కూడా వారికి అండగా తగు చర్యలు అధికారులు మరియు మన నాయకులు దృష్టికి తీసుకువెళ్లి సకాలంలో వారికి అన్నీ అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా ఆయనతో పాటు టిడిపి నాయకులు యడవల్లి భాస్కర్ రావు ,పోడియం అప్పారావు,ఉమ మహేశార్వరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఐ ఎం.ఎల్.మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, కేంద్ర కమిటీ సభ్యులు

### కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు...



రామగుండం జూలై 18 జనం రిపోర్టర్ : గురువారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ జరిగింది ఈ సంతాప సభలో సీపీఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు గూడూరు వైకుంఠం, ఆడెపు శంకర్, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి హాజరై మాట్లాడుతూ.కామ్రేడ్ రాయలచంద్రశేఖర్ నిన్న రాత్రి ఆకాల మరణం ఎంతో విషాదకరమైనది. ఆయన మరణం పార్టీకి, కుటుంబానికి చాలా నష్టకరమైనది.కామ్రేడ్ చంద్రశేఖర్ విద్యార్థి దశలో విప్లవోద్యమంలోకి వచ్చాడు. ఆరంభంలో పీడీఎస్ యు నాయకుడిగా పనిచేశాడు. ఖమ్మం ఎస్ఆర్, బీజీఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ప్యానల్లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడు. ఆ తరువాత 1975లో విప్లవోద్యమంలో రహస్య కార్యకర్తగా పనిచేశాడు. మణుగూరు, అశ్వాపురం, సత్తుపల్లి ప్రాంతాలలో దళాలలో పనిచేశాడు. ఎమర్జెన్సీ ప్రాంతాలలో అనేక ఎన్ కౌంటర్ల నుంచి కూడా తప్పుకుని, విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకున్నాడు. ఆ తరువాత రైతు -కూలీ సంఘం నాయకుడిగా ఖమ్మం జిల్లా మైదానంలో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో, ఇల్లందు ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నాడు. పార్టీ పత్రికా నిర్వహణలో కూడా ఉన్నారు. హైదరాబాద్లో కూడా తన కార్యకలాపాలు కొంతకాలంపాటు కొనసాగించాడు. ఎ.పి. రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు. ప్రస్తుతం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశాడు. అలానే రైతాంగ ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా తెలంగాణా రాష్ట్ర కన్వీనర్గా పనిచేశాడు.ఆయన సోదరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్ర బోస్ (రవన్న) అనుచరుడిగా ప్రజాపంథా రాజకీయాలను అనుసరించాడు. మితవాద, అతివాద ధోరణులను, అవకాశవాద ధోరణులను వ్యతిరేకించాడు. ఇల్లందు ఏరియాలో ప్రజా ప్రతిఘటన, ఇతర గ్రూపులు చేస్తున్న దాడులను తిప్పికొట్టడానికి పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఇల్లందు దళాల ఏరియా పొలిటికల్ ఇన్చార్జ్గా పనిచేశారు.ఆ తరువాత ఉద్యమ క్రమంలో తాను అనేక సమస్యలను ఎదుర్కొన్నా, దృఢంగా నిలబడ్డాడు. తాను నమ్మిన ప్రజాపంథా రాజకీయాల వెనుక నిలబడ్డాడు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నలుగురితో కలివిడిగా వుండే వ్యక్తి నవ్వుతూ పలకరించే మనిషి తాను, తాన కుటుంబం మొత్తం విప్లవ రాజకీయాలలో దృఢంగా నిలిచిన వారు అనేక ఆర్థిక, రాజకీయ సమస్యలను ఎదుర్కొన్నా, మొక్కవోని దీక్షతో నిలబడ్డారు. అంతటి ధృడమైన మనిషి ఇలా అకాల మరణం చెందడం, తీవ్ర బాధాకరమైనది. సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ చంద్రశేఖర్ విప్లవ జోహార్లు అర్పిస్తున్నది.ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు తోకల రమేష్, గూడూరి వైకుంఠం, ఆడెపు శంకర్, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి పట్టణ నాయకులు కలువల క్రాంతి, గోవిందుల అనిల్, సోమిడి శేఖర్, దాసారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని రాజ్ భవన్ ముట్టడి కి వెళ్ళిన ఏఐటియుసి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు.....

### బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేసి సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్....

### బొగ్గు గనుల వేలం పాట ను రద్దు చేయకుంటే ఆందోళన లను ఉధృతం చేస్తాం....

### -ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య....



రామగుండం జూలై 18 జనం రిపోర్టర్ : తెలంగాణ లో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐటియుసి రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో హైదరాబాద్లో రాజ్ భవన్ ముట్టడి కి వెళ్లి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని గవర్నర్ కు ఇవ్వడానికి వెళు తున్న సమయంలో హైదరాబాద్ పోలీసులు ఏఐటియుసి నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి హైదరాబాద్ లో ఉన్న వివిధ పోలీసు స్టేషన్ లకు తరలించారని, ఇట్టి అక్రమ అరెస్ట్ లను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఇట్టి అరెస్టు లో దాదాపు 200 వందల మంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారని ఆయన తెలిపారు. అరెస్టు అనంతరం ఆయన చిక్కడపల్లి పోలీసు స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి సిపిఐ దాని ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు సింగరేణి కార్మికులు కలిసి ఈనెల 5 నుంచి తెలంగాణలోని అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ల ముట్టడి చేసి మెమోరాండం ఇవ్వడం జరిగిందని, అలాగే అన్ని సింగరేణి కార్యాలయాల ముందు ఈ నెల 6 నుంచి 12 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని బొగ్గు గనులను గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు గనులతొ సహా నూతన బ్లాక్ లన్నింటిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మ చూపడం పట్ల కార్మిక వర్గం, భారత కమ్యూనిస్టు పార్టీ కన్నెర్ర చేసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన సంగతి తెలంగాణ ప్రజానీకానికి తెలుసని , ఈ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకి హైదరాబాదులోని రాజభవన్ ముట్టడికి సిపిఐ, ఎఐటియుసి పిలుపునివ్వగ సింగరేణి లోని అన్ని ఏరియాల నుంచి ఏఐటియుసి కార్యకర్తలు హైదరాబాద్ నుంచి పార్టీ , ప్రజా సంఘాల కార్యకర్తలు రాజ్ భవన్ వద్ద ఆందోళన నిర్వహించే క్రమం లో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర పోలీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉద్యమం చేస్తున్న కార్మిక నాయకులతో పాటు వందలాది మందిని పోలీసులు అరెస్టు చేసి ముషీరాబాద్, చిక్కడపల్లి స్టేషన్లో తో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆరు పోలీస్ స్టేషన్లో నిర్బంధించి కేసులు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు. ఇట్టి చర్యలపట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ , ఏఐటియుసి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తుంటే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచకుండా ఉద్యమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం హేయమైన చర్య అని ఆయన మండి పడ్డారు. సింగరేణి పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనకుండా సింగరేణి కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్న బిఎంఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసించకుండ ,ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఐఎన్టీయూసి నాయకత్వం ఆత్మ విమర్శలు చేసుకోవాలని ఆయన అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ వాడి చేతిలో ఉన్న బొగ్గు గనులను నూరు శాతం వాటాలు కొనుగోలు చేసిన నిజాం ప్రభు సింగరేణి ప్రభుత్వ రంగంలో నడిపాడని ఆయన గుర్తు చేశారు. 1931లో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో విలీనం కాకముందు తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు నిలువలన్నీ కూడా సింగరేణి కి మాత్రమే చెందుతాయని నిజాం ప్రభువు వీలునామా రాసిన సంగతి పట్టించుకోకుండా , గత తెలంగాణ రాష్ట్ర సమితి ఎంపీలందరూ బిజెపి అడుగులకు మడుగులు ఒత్తి పార్లమెంటులో పెట్టిన ఎం ఎం డి ఆర్ చట్టానికి ప్రాణం పోసి తెలంగాణ బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసేందుకు పరోక్షంగా కారణభూతులయ్యారని ఆయన ఆరోపించారు . తెలంగాణను భారతదేశంలో విలీనం చేసినంత మాత్రాన నిజాం రాజ్యానికి చెందిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్లు, కాదని గోదావరి వ్యాలీలోని బొగ్గు నిల్వలన్నీ కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వానికి మాత్రమే చెందుతాయని అందువల్ల బిజెపి ప్రభుత్వం తెలంగాణలోని ఒక్క బొగ్గు బ్లాకుని కూడా వేలం వేయడానికి వీలులేదని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం గెలుపుతో గత పది సంవత్సరాలు కిందనే దేశం దొంగల పాలు అయిందని దేశాన్ని దోచుకుంటున్న అంబానీలు, ఆదానీలకు ఈ దేశ ప్రధాని బానిసగా మారి ఈ దేశ ప్రజలందరినీ పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చడానికి కంకణం కట్టుకున్నాడని, దీనిని భారత దేశ ప్రజలు సహించేది లేదని బిజెపి ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం భారత దేశ కార్మిక వర్గం ఏఐటియుసి సీపీఐ నాయకత్వంలో ఉద్యమాలను కొనసాగిస్తుందని ఆయన అన్నారు. భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడే ప్రయత్నంలో మరో స్వాతంత్ర పోరాటానికైనా సిద్ధమవుతుందని ప్రకటించారు. అలాగే రాజ్ భవన్ ముందు పోలీసుల అరెస్టు చేసిన ఏఐటియుసి నాయకత్వం అందరిని బే షరతుగా విడుదల చేయాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని బిజెపి కబంధ హస్తాల నుండి సింగరేణి సంస్థను కాపాడే ప్రక్రియలో భాగస్వామి కావాలని, లేని పక్షంలో టిఆర్ఎస్ కు పట్టిన గతి ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి.యూసుఫ్, ఎస్ బాల్ రాజ్, నాయకులు ఎల్.ప్రకాశ్, వంగ వెంకట్, ముస్కె సమ్మయ్య, మోటపలుకుల రమేష్, సలేంద్ర సత్యనారాయణ, ఆరెల్లి పోషం, బి.సుదర్శన్, ఎం.ఎ.గౌస్, బి.అన్నారావు, బుర్ర తిరుపతి, రంగు శ్రీనివాస్, ఎస్.తిరుపతి, మిట్ట శంకర్, దొంత సాయన్న, ఎం.వి.ఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు....

### -హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం, మీటింగ్ ప్రాంతాల పరిశీలన...

### -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం జూలై 18 జనం రిపోర్టర్ : రేపు పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండల ల పరిధిలోని కొలనూర్, పెద్దరాత్ పల్లి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతాలలో రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ల పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సీపీ పెద్దపల్లి కలెక్టర్ శ్రీహర్ష, పెద్దపల్లి డీసీపీ చేతన లతో కలిసి హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం,పాలం ఆయిల్ ఫ్యాక్టరీ ఫౌండేషన్ స్టోన్ ప్రాంతం, రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పబ్లిక్ మీటింగ్ ప్రాంతాల పరిశీలించి పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు లపై సమీక్షించి అధికారులకు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్య అతిథులు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చుడాలని అధికారులకు భద్రతాపరమైన ఆదేశాలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## నారాయణ లో విద్యార్థుల ఎన్నికలు.






పొన్నూరు జూలై 18 జనం రిపోర్టర్ : నేటి సమాజంలో ప్రజా సేవకు రాజకీయ ఎన్నికలు, కార్మిక, కర్షకల కోసం ప్రజా సంఘాల ఎన్నికలు, రైతు, వాణిజ్య, వ్యాపార, తదితర సంస్థలకు ఎన్నికలు జరగటం మనం చూస్తూనే ఉన్నాం.. వీటికి భిన్నంగా గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తరగతుల వారీగా విద్యార్థుల ఎన్నికలు గురువారం జరిగాయి. పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి దేవి అధ్యక్షతన అధ్యాపక బృందం పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఒక్కో తరగతి గదికి ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు జరిగాయి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవి దేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ సేవా భావం బాధ్యత కలిగి ఉండేందుకు పాఠశాలలో తరగతుల వారీగా ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నతికి తరగతిగది ఎన్నికలు ఎంతో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికైన విద్యార్థులకు వివిధ సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ....

## -బాధితులకు పోలీస్ అండగా ఉంటూ, సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించాలి....

## -రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...




రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** గురువారం కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను చేరుకున్న రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ముఖ్య మైన ప్రదేశాలు, ఈ ప్రాంతం లోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే, వాటిని ఏవిదంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ, కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు.




బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ, తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యల పై, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో విసబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి , కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ ఓంకార్ యాదవ్ లు పాల్గొన్నారు.

# అంతర్గాం మండల కేంద్రంలోని మోడల్ అంగన్వాడి కేంద్రంలో కార్యదర్శి శంకర్ అధ్యక్షతన

## అమ్మ మాట అంగన్వాడి బాట...





రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** పెద్దపెల్లి అంతర్గాం మండల కేంద్రంలోని మోడల్ అంగన్వాడి కేంద్రంలో కార్యదర్శి శంకర్ అధ్యక్షతన మురమూర్ అంగన్వాడి కేంద్రంలో, పెండ్యాల విమల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా వాడవాడలా తిరుగుతూ రెండున్నర సంవత్సరాల అంగన్వాడి స్కూలుకు వారికి ఆట ,పాటల ద్వారా విద్యను నేర్పిస్తామని అవగాహన చేయడం జరిగింది. అనంతరం మోడల్ అంగన్వాడి కేంద్రంలో ప్రతి సంవత్సరం జరుపుకునే బోనాల పండుగ సందర్భంగా బోనాలు వండి అమ్మవారిని పూజించి, అమ్మవారికి బోనాలు నైవేద్యంగా పెట్టిపూజించడం జరిగింది.అలాగే 9 నెలలు నిండిన సుమలత అనే గర్భిణీకి శ్రీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండ్యాల విమల,కార్యదర్శి శంకర్, ఆశా వర్కర్లు పెసరి జ్యోతి, శిరీష, పుష్ప, కమిటీ సభ్యులు రామ్ లావణ్య,పి సంధ్య, కందుగు ల సంతోష, ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో చిక్కుకున్న 30 మందిని ప్రాణాలతో కాపాడిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





వెలేరుపాడు**జూలై 18 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం నారాయణపురంలో కట్ట మైసమ్మ గుడి వద్ద భారీగా వరద ప్రవహిస్తుంది సుమారు ఐదు కారులు నాలుగు ఆటోలు 10 బైకులు సహా దాదాపు 30 మంది వరదల్లో చిక్కుకున్నారు సమాచారం అందుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహాయ చర్యల కోసం ఉన్నత అధికారులతో మాట్లాడి హెలికాప్టర్ ను రప్పించారు ఆ హెలికాప్టర్ సహాయంతో దాదాపు 30 మందిని ప్రాణాలతో కాపాడారు పోలవరం నియోజకవర్గంలో అధికారులు మాట్లాడుతూ ఎన్నడూ కూడా ఇలాంటి ఎమ్మెల్యేని చూడలేదని పలువురు ప్రశంసించారు పోలవరం నియోజకవర్గంలో ప్రజలతో ఎప్పుడు అమేకమై కష్టసుఖాలు తెలుసుకున్న ఏకైక ఎమ్మెల్యే మన చిర్రి బాలరాజు అని పలువురు కొనియాడారు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా పోలవరం నియోజకవర్గం ప్రజానీకం కోరుకుంటుంది

# టిడిపి హత్య రాజకీయాలు మానుకోవాలి

## -రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి

## -జే సి ఎస్ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ నడివీధి సుధాకర్



నందలూరు,**జూలై 18 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం హత్య రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి, జే సి ఎస్ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ నడివీధి సుధాకర్ అన్నారు. గురువారం నాడు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల పైన భౌతిక దాడులకు ఎగబడుతూ ఆస్తులను ధ్వంసం చేస్తూ సమాజానికి తప్పుడు సంకేతం ఇస్తున్నారన్నారు. బుధవారం నాడు వినుకొండలో టిడిపి కార్యకర్త దాడిలో నడిరోడ్డు మీద అత్యంత క్రూరంగా హత్యకు గురైన వైయస్సార్సీపి యువజన విభాగం నాయకుడు రషీద్ మృతి ప్రతి ఒక్కరిని కలిసి వేస్తుందని, ఇది అత్యంత పాశవిక, అనాగరిక చర్య అని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి పరిపాలన అందించాలని రాష్ట్ర ప్రజలు కోరుకొని అధికారాన్ని అందిస్తే, అభివృద్ధిని గాలికి వదిలేసి వీరు మాత్రం రాష్ట్రాన్ని హత్య రాజకీయాలతో స్మశానం చేస్తున్నారన్నారు. అలాగే పుంగనూరు లోనూ రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప లపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తునన్నారు. వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. నేడు ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప లపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతిభద్రతలను అదుపులో పెట్టి రాష్ట్రంలో గౌరవప్రదమైన పాలన అందజేయాలని తెలిపారు.

# పంట రుణ మాఫీ, రైతులకు ఇచ్చిన మాట నెరవేర్చు కుంటున్నాం....

## పాలకుర్తి బ్రాహ్మణపల్లి రైతు వేదికల్లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అధ్యక్షతన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్...

## పంట రుణమాఫీ మొదటి విడతగా ఒక లక్ష, ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ...

## అమలుకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం, సీఎం రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి...

## -ఎమ్మెల్యే మక్కాన్సింగ్...





రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** గురువారం రామగుండం నియోజకవర్గం లోని ఉమ్మడి మండలాలైన పాలకుర్తి, అంతర్గాం మండలాల పరిధిలోని పలు గ్రామాల రైతన్నల పంట రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి ,బ్రాహ్మణపల్లి రైతు వేదికల వద్ద పలు గ్రామాల రైతన్నల సమక్షంలో సంబంధిత అధికారుల మధ్య ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ అధ్యక్షత హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిసీఎం బట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా రైతు వేదికల వద్ద రైతులకు పంట రుణమాఫీ గురువారం నుండి లక్ష రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయబడుతుందని, మిగిలిన పూర్తి రుణమాఫీ ఆగస్టు 15 లోపు అందజేయడానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని, తప్పకుండా ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా పంట రుణమాఫీని అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలో భాగంగా నేటి నుండి రైతులకు పంట రుణమాఫీ అమలు ప్రక్రియ కొనసాగుతుందని, ఆగస్టు 15 లోపు పూర్తి రుణమాఫీ అందజేస్తామని ,రైతన్నలంతా ఎలాంటి దిగులు పడాల్సిన అవసరం లేద కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు రాజ్యం అని రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, పలు రైతన్నలకు ఉపయోగపడే విధంగా సంస్కరణలు రూపొందిస్తామని , రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటారని, అలాగే పంట ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి, అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, అలాగే మంత్రివర్యులు ఐటి పరిశ్రమల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రైతన్నల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది .అనంతరం రైతన్నల సమక్షంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో పాటు ఆయన సతీమణి మనాలి ఠాగూర్ ,అలాగే ఉమ్మడి మండలాల అధ్యక్షులు ప్రముఖ నాయకులు, ఆయా విభాగాల నాయకులు, అధ్యక్షులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు...

**-ఫిర్యాదుల నమోదుకు 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ తో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు....**

**-12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ మాఫీ...**

**-ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు...**

**-రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....**





రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు.వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

### రుణమాఫీ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయవచ్చు....

రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ది చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బ్యాటరీ మోటార్ సైకిల్ వాహనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం **జూలై 18 జనం రిపోర్టర్ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో అలిమ్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యాటరీ మోటార్ సైకిల్ వాహనాలను దివ్యాంగులకుసుమారు 42, 84,000 రూపాయల విలువ గల బ్యాటరీ ట్రై సైకిల్స్, మరియు 2,76,000 రూపాయల విలువ చేసి లాప్టాప్స్ లను వికలాంగుల విద్యార్థులకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవితో కలిసి పాల్గొని పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్, డి డబ్ల్యు ఓ, జిల్లా వికలాంగుల అధికారులు అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ..!!

## -సంతోషంలో మునిగిన రైతులు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం..!!

## -గ్రామ గ్రామాన రైతు పండుగ..!!



వికారాబాద్ జిల్లా **జూలై 18 జనం రిపోర్టర్ :** నవాబుపేట్ మండలంలోని పలు గ్రామాలలో రైతులు పండగ వాతావరణంగా మారింది. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ నవపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో అత్యంత కీలకమైన గ్యారెంటీ అదేవిధంగా ఇప్పటివరకు ఇచ్చిన గ్యారంటీలలో ఎంతో కీలకమైన రైతులకు ఉపయోగపడే పనిని పేర్కొన్నారు చెప్పిన మాటలు నిలబెట్టుకున్నట్లు ముందుంటుందని ఎంత ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన వాగ్దానాన్ని. ఆగస్టు 15 లోపు రైతులందరికీ రుణమాఫీ చేస్తాను18 తేదీ అన్న మాట ప్రకారం చేసినందున రైతులందరూ పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, బీ బ్లాక్ అధ్యక్షుడు మసూన్ రెడ్డి, యువత అధ్యక్షుడు శేఖర్, అర్కతల మాజీ సర్పంచ్లు వడ్డె రాములు, ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి, సంజీవరెడ్డి, బాల్రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి, శివ ప్రసాద్, గుండాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, మల్కయ్య, సంగమేష్, బాల్రెడ్డి గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కన్ ఫజ్ సింగ్ రాజ్ ఠాకూర్.




రామగుండం **జూలై 18 జనం రిపోర్టర్ :** రైతు రుణమాఫీ 2 లక్షల రూపాయల్లో భాగంగా గురువారం లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్న సంబరాల్లో భాగంగా ,ఎఫ్ సి ఐ నుండి ఎన్టిపిసి మేడిపల్లి చౌరస్తా వరకు ట్రాక్టర్ వాహనం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ ఫజ్ సింగ్ రాజ్ ఠాకూర్ స్వయంగా నడుపుతూ ర్యాలీగా వెళ్లారు రైతు పంట పథకం రుణమాఫీ 2024 మారదర్శకాలు విడుదల చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని , సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, రాష్ట్ర మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ అనిల్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలకు అన్ని సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తాము ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. రుణమాఫీ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రుణమాఫీ పంపిణీ చేస్తే రాజీనామా చేస్తానని ప్రకటించిన బిఆర్ఎస్ నేత హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబాంధవుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా **జూలై 18 జనం రిపోర్టర్ :**తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈరోజు లక్ష రూపాయల రుణమాఫీ హామీని అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మరియు ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం.ప్రసాద్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్అర్ధ. సుధాకర్ రెడ్డి మరియు వికారాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిల్లపాటి.రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు తినిపించుకొని సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాధం. సత్యనారాయణ, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కిషన్ నాయక్ మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల. మహిపాల్ రెడ్డి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# జగన్‌పై మంత్రి లోకేష్ ఫైర్



రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు టీడీపీ ప్రభుత్వమే కారణమని మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు మంత్రి లోకేష్. హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అక్రమం, అవినీతి గురించి వైఎస్ జగన్ మాట్లాడడం రోత పుట్టిస్తోందని అన్నారు. బాధితులనే నిందితులు చేసి గవర్నమెంట్ టెర్రరిజానికి పాల్పడిన ఆ చీకటి రోజులు రాష్ట్రంలో పోయి నెల దాటిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకిలించి వేస్తోందని అన్నారు. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ తాను పేటెంటు పొందిన ఫేక్ ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నాడని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలు చేసి మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లిందని అన్నారు. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఏ ఘటననూ ఉపేక్షించేది లేదని ఏ నిందితుడినీ వదిలేది లేదని హెచ్చరించారు. బెంగళూరు యలహంక ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదని.. మీ హెచ్చరికలు భయపడే ప్రభుత్వం కాదు ప్రజలకు, వారి మానప్రాణాలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వం ఇది అని అన్నారు.

# గ్యాస్ సిలిండర్ బుకింగ్ లో కొత్త నిబంధనలు

పూర్వం భారతదేశంలో దాదాపుగా ప్రతి ఒక్కరి పేద మరియు మధ్యతరగతి ఇండ్లల్లో కట్టెల పొయ్యి మీదే వంటలు చేసేవారు. అలాగే దాని పొగా కారణంగా ఆ ఇంటిలోని ఆడపిల్లలకు తమ ఆరోగ్యం పూర్తిగా పాడయ్యేది. ఈ పరిస్థితి ఎంతో తీవ్రంగా ఉండేది. ఈ కారణం చేతే పథకం కింద భారతదేశంలోని ప్రతి ఒక్క మహిళకు గ్యాస్ కనెక్షన్ అందించే పథకాన్ని అమలు చేశారు నరేంద్ర మోడీ గారు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలిసినదే. అయితే ప్రస్తుతం ఈ పథకం కింద దేశంలోని ప్రతి మూలన ఉన్న కోట్లాది ఇండ్లు ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ పథకం యొక్క ప్రయోజనాలను పొందారు నిరుపేద కుటుంబాల కోసం అమలు చేసినటువంటి ఈ పథకం కింద ప్రస్తుతం అనర్హులు అయినటువంటి వారు కూడా ఈ సదుపాయాన్ని పొందుతున్నారు అని ప్రభుత్వ దృష్టికి చేరింది. ఈ కారణం తోనే ఈ అన్యాయాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కొత్త నిబంధలను అమలు చేస్తుంది. అయితే క్యూఆర్ స్కాన్ కోడ్ ను వాడాలి అని ఏజెంట్లకు చెప్పటం జరిగింది. దీంతో ప్రభుత్వం ప్రతి సమాచారాన్ని కూడా ట్రాక్ చేస్తుంది. ఇది ఒక ఆధార్ కార్డు లాగా పనిచేస్తుంది అన్నమాట. అలాగే ఇకమీదట ప్రభుత్వం ఎటువంటి అవకతవకలు మరియు అక్రమాలను కూడా గుర్తించటం ఎంతో సులభం అవుతుంది. ఈ కొత్త

### నిబంధనల వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి

ఈ ఉజ్వల గ్యాస్ పథకం కింద అందుబాటులో ఉన్నటువంటి సిలిండర్లను మీరు ఎన్నిసార్లు వాడారో ఈజీగా తెలుస్తోంది. అలాగే ఎల్పిజి సిలిండర్ దొంగతనాన్ని కూడా పూర్తిగా నియంత్రించవచ్చు. అయితే ఈ స్కాన్ కోడ్ నుండి ట్రాకింగ్ కూడా ముందు రోజులలో ఇంకా సులభం అవుతుంది. దీంతో మీరు ఏ డీలర్ నుండి సిలిండర్ ను పొందుతున్నారో కూడా తెలుస్తుంది. అయితే గృహ,వాణిజ ప్రయోజనాల కోసం వాడే గ్యాస్ సిలిండర్లు సరిగ్గా క్రమబద్ధీకరించబడుతుంది. అలాగే మీకు గ్యాస్ ఎందుకు వచ్చింది అనే విషయం కూడా తెలుసుకోవచ్చు. అయితే అనర్హులు అయినటువంటి వారికి ఈ తరహా గ్యాస్ కనెక్షన్ అనేది రాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త టెక్నాలజీని ప్రారంభించింది. ఇప్పటి నుండి ఈ ఉజ్వల గ్యాస్ పథకం కింద ఎలాంటి అన్యాయాలు జరగకుండా ఉంటాయి

# నేడు వినుకొండకు వైఎస్ జగన్



మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రేపు పల్నాడు జిల్లా వినుకొండ వెళ్లనున్నారు. హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని ఆయన పరామర్శించనున్నారు. ఇప్పటికే వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో జగన్ ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు అండగా నిలవాలని బ్రహ్మనాయుడుకు సూచించారు. రేపు తాను వినుకొండ వస్తానని బ్రహ్మనా యుడికి వైఎస్ జగన్ తెలిపారు. బెంగళూరులో ఉన్న వైఎస్ జగన్.. ఇవాళ తాడేపల్లికి రానున్నారు. "రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది. లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. వైఎస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారు" అని ఎక్స్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వంపై వైఎస్ జగన్ మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని వైఎస్ జగన్ అన్నారు. బుధవారం రాత్రి వినుకొండలో ప్రభుత్వ మద్యం దుకాణంలో పనిచేసే రషీద్ అనే యువకుడిని జిలానీ అనే యువకుడు దారుణంగా నరికి చంపాడు. ఈ ఘటన ఏపీలో తీవ్ర సంచలనం సృష్టించింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి.!!

## టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫకీరప్ప..!!



వికారాబాద్. జూలై 18 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యూజె-ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఫకీరప్ప తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికై మొదటిసారి వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికి ఇంటి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఆర్ఎం గిరీశ్వర స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్, నాయకులు మహేష్, అశోక్, శ్రీకాంత్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అత్యంత భారీ వర్షాలు..



జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది.

తెలంగాణ అత్యంత భారీ వర్షాలు.. ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు మూడురోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. పశ్చిమ మధ్య ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతం పరిసరాల్లో ఉన్న అల్పపీడనం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. అలాగే, వాయువ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని.. రాబోయే రెండుమూడు రోజుల్లో బలపడి వాయువ దిశగా ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక తెలంగాణలో గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. కరీంనగర్ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణశాఖ. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు రెడ్ అలెర్ట్.. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# రైతులను ఇబ్బందిపెటితే ఉపేక్షించేది లేదు



ప్రభుత్వం పంట రుణాల కోసం ఇచ్చే డబ్బులను రైతులకు సంబంధించిన మరే ఇతర అప్పులకు మళ్లించకూడదని బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వం జమ చేస్తున్న సొమ్మును కేవలం రైతులు పంట రుణమాఫీ కోసమే ఉపయోగించాలని రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. పంట రుణాల మాఫీ నేపథ్యంలో గురువారం ప్రజా భవన్ లో రాష్ట్ర స్థాయి బ్యాంకర్లతో భట్టి విక్రమార్క ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతో పాటు రాష్ట్రంలోని బ్యాంకర్లు ఈ మీటింగ్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... రుణమాఫీ స్కీమ్ అమలుపై బ్యాంకర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని, లోన్లు ఇచ్చే విషయంలో ఎక్కడ అశ్రద్ధ చూపొద్దని చెప్పారు. ఈ విషయంలో లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ఆగస్టు నెల దాటకముందే 31 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద విడుదల చేస్తామని, ఇవాళ సాయంత్రం నాలుగు గంటలకు 11 లక్షల పైబడి రైతులకు రూ.6000 కోట్ల పైబడి నిధులు విడుదల చేస్తున్నామని వివరించారు.

### త్వరలో మరిన్ని పథకాలు:

ఒకేసారి 2 లక్షల రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మకమైనది, భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తం ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్ సెక్టార్ లోన్లు ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం అన్నారు. రుణమాఫీ పథకం అమలులో బ్యాంకర్ల సహకారం కోరుతున్నామన్నారు. రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నారు. రైతులు ఇంబ్బంది పడకుండా బ్యాంకర్లు చూడాలని, చిన్నపొరపాటు కూడా జరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇది పండగ రోజు.. పండగలా రుణమాఫీ జరగాలన్నారు. ఈ రాష్ట్ర జీఎస్ జీడీపీలో 16.5% వ్యవసాయ రంగం నుంచి వస్తుంది.. రాష్ట్రంలో 45% పైబడి ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. రైతు రుణమాఫీ నేపథ్యంలో బ్యాంకుల వద్ద అధికారులు ఉత్సవాలు జరపాలని కోరారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని రైతులకు వివరించాలన్నారు. రైతుల కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు, పథకాలు తీసుకురావాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు. సాంప్రదాయ పంటలతో పాటు కమర్షియల్ క్రాప్స్ ను ప్రోత్సహించబోతున్నామన్నారు. బ్యాకుల్లో రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన మాటకు కట్టుబడి దీక్షలా రుణమాఫీ పథకాన్ని ప్రారంభించుకుంటున్నామని మంత్రి తుమ్మల అన్నారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తాము చెప్పినప్పుడు ఈ విషయాన్ని చాలా మంది బ్యాంకర్లు కూడా నమ్మకం కుదరలేదన్నారు. దీనికి కారణం కూడా లేక పోలేదని, గత ప్రభుత్వం రెండు విడతలలో చేసిన మాఫీని మీరు ప్రత్యక్షంగా చూడటం వల్లే ఈ విషయం నమ్మలేకపోయారన్నారు. గత రెండు పర్యాయాలు అమలు చేసిన తీరుతో రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం చేకూరలేదన్న అభిప్రాయాన్ని అనేక మంది బ్యాంకర్స్ కూడా పలు సందర్భాల్లో వ్యక్తం చేశారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి అమలు చేస్తున్న రూ.2 లక్షల రుణ మాఫీ బృహత్తర కార్యక్రమంలో మీరందరూ కూడా భాగస్వామ్యులే అని చెప్పారు. వచ్చే నెల రోజులు బ్యాంకులలో రద్దీని తట్టుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రైతు రుణాన్ని రెన్యువల్ చేసుకున్నట్లయితే వారికి నగదు రూపంలో ఖాతాలకు జమ చేయబడిన మొత్తాన్ని చెల్లించాలని, ఒకవేళ రైతు పంటరుణాన్ని బాకీ పడ్డట్లైతే వారికి ప్రభుత్వాలు విడుదల చేసిన మొత్తాన్ని రుణం క్రింద జమ చేసుకొని, కొత్త రుణాన్ని వెంటనే మంజూరు చేయాలన్నారు. రుణాల రెన్యువల్, నగదు చెల్లింపులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే బ్యాంక్ శాఖలకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం ఇచ్చి రైతులకు సహకారం అందించాలన్నారు. ఏ బ్యాంక్ అయినా ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఈ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించదని హెచ్చరించారు. ప్రభుత్వం నుండి పంటరుణమాఫీకి చెల్లించే మొత్తం రైతులకు తప్పకుండా చేరే బాధ్యత ప్రతి ఒక్క బ్యాంకు చొరవ తీసుకోవాలని ఆ విధంగా మీ శాఖలన్నింటికి అదేశాలు ఇవ్వాలన్నారు.

# అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్ - 19 పాజిటివ్‌గా తేలిందని, ఆయన స్వల్ప లక్షణాలతో బాధ పడుతున్నారని వైట్ హౌస్ ప్రకటించింది. ఆయన గతంలో వ్యాక్సీన్ వేయించుకున్నారని, బూస్టర్ డోస్ కూడా తీసుకున్నారని అధ్యక్షుడి ప్రెస్ కార్యదర్శి కరీన్ జీన్ పియరీ చెప్పారు. బైడెన్‌కు గతంలోనూ రెండుసార్లు కోవిడ్ సోకింది. 81 ఏళ్ల జో బైడెన్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం లాస్‌వెగాస్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం రాత్రి పూట నిర్వహించాల్సిన ప్రచార కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి తప్పుకోవాలని ఆయనపై కొన్ని రోజులుగా ఒత్తిడి పెరుగుతోంది. జూన్ చివరిలో జరిగిన అధ్యక్ష అభ్యర్థుల డిబేట్‌లో ఆయన ప్రదర్శన బాగా లేదని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆయనకు కరోనా సోకడం పార్టీ నేతల్లో చర్చనీయమైంది. బీబీసీ న్యూస్ తెలుగు వాట్సాప్ చానల్‌లో చేరడానికి ఇక్కడ క్లిక్ చేయండి 'ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటారు' "అధ్యక్షుడు ఆయన సొంత ఇంట్లో ఐసోలేషన్‌లో ఉంటారు. అక్కడ నుంచే అధికారిక కార్యకలాపాలు నిర్వహిస్తారు" అని జీన్ పియరీ చెప్పారు. "జో బైడెన్ శ్వాసకోశ సమస్యతో ఇబ్బంది పడ్నుతున్నారు. ఆయనకు జలుబు, దగ్గు కూడా ఉంది. ఆయనకు పాక్స్‌లోవిడ్ ఫస్ట్ డోస్ ఇచ్చాం" అని అధ్యక్షుడి వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ కెవిన్ ఓ కానర్ చెప్పారు. బుధవారం జరిగిన తొలి ప్రచారంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ తర్వాత పరీక్షల్లో ఆయనకు కోవిడ్ పాజిటివ్ అని తేలిందని డాక్టర్ చెప్పారు. "నేను కోలుకోవాలని సందేశం పంపించిన అందరికీ ధన్యవాదాలు" అని బైడెన్ ట్విట్టర్ ( ఎక్స్) వేదికగా మెసేజ్ పంపించారు. కోలుకునే క్రమంలో అమెరికన్ ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని అందులో తెలిపారు. ఆయన మరో ట్విట్టర్(ఎక్స్) అకౌంట్‌లో "నేను అనారోగ్యం బారిన పడ్డాను" అని పోస్ట్ చేశారు. అంతకు ముందు అదే అకౌంట్ నుంచి ఆయన.. "ఎలన్ మస్క్, అతని సంపన్న మిత్రులు ఈ ఎన్నికను కొనేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు దీన్ని అంగీకరిస్తే, నాతో చేతులు కలపండి" అని పోస్ట్ చేశారు. ఎన్నికల విరాళాలకు సంబంధించిన పోర్టల్‌లో ఈ ట్వీట్ చేశారు. బైడెన్‌కు కోవిడ్ సోకిందని తెలియగానే లాస్‌వెగాస్ పర్యటన కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ప్రతినిధులు నగరంలోని ఎయిర్ పోర్టుకు పరుగులు తీశారు. ఎయిర్ పోర్టులో ఉన్న ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం ఎక్కే సమయంలో బైడెన్ నిదానంగా మెట్లు ఎక్కినట్లు వీడియోలో కనిపించింది. ఆయన మాస్క్ కూడా పెట్టుకోలేదు. విమానం ఎక్కిన తర్వాత ఆయన 'నాకిప్పుడు బాగానే ఉంది' అని చెప్పడం వినిపించింది. లాటిన్ పౌర హక్కుల సంస్థ యునిడోస్ యూఎస్‌ను ఉద్దేశించి అధ్యక్షుడు బైడెన్ చేయాల్సిన ప్రసంగం మానుకోవాలని అధికారులు ఒత్తిడి చెయ్యడంతో ఆయన దాన్ని రద్దు చేసుకున్నారు. దాదాపు పాతిక మంది డెమోక్రాట్ నేతలు ఆయనను అధ్యక్ష పదవి పోటీ నుంచి వైదొలగాలని కోరారు. అందులో కాలిఫోర్నియాకు చెందిన ఆడమ్ షిఫ్ కూడా ఉన్నారు. జో బైడెన్ డోనల్డ్ ట్రంప్‌ను ఓడించగలరని తాను భావించడం లేదని ఆయన చెప్పారు. "బైడెన్ తప్పుకొని ఆ అవకాశాన్ని మరెవరికైనా ఇవ్వాలి" అని ఆయన చెప్పారు. దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని తాను అనుకోవడం లేదని జో బైడెన్ తాజాగా బీఈటీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ ఇంటర్వ్యూ ప్రసారం కావల్సి ఉంది. మరోవైపు.. తనకు 'అనారోగ్య సమస్యలు' ఉన్నాయని తన వ్యక్తిగత డాక్టర్లు ఎవరైనా చెబితే తాను అధ్యక్ష పోటీ నుంచి తప్పుకునే విషయాన్ని ఆలోచిస్తానని అధ్యక్షుడు జో బైడెన్ తొలిసారి చెప్పారు.

# ఆ ఎమ్మెల్యే పై ఈడీ కొరడా..1400 కోట్ల స్కామ్..!!




హర్యానాలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే రావు దన్ సింగ్ నివాసం పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ దాడులు చేసింది. దన్ సింగ్‌తో పాటు ఆయన సోదరుడి నివాసం, ఫార్మ్‌హౌజ్‌లపై ఈడీ సోదాలు నిర్వహించింది. హర్యానా ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే రావు దన్‌రావు ఇంటిపై ఈడీ సోదాలు నిర్వహించడం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయ్యింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రావు దన్ సింగ్ ఇంటిపై గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే ఇంటిని భద్రతా దళాలు చుట్టుముట్టాయి. ఒక్క పురుగు కూడా లోపలి నుంచి బయటకు రాకుండా అదే సమయంలో బయటి వారు లోపలికి వెళ్లకుండా ఈడీ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది. దాడులు, సోదాల నిర్వహణపై ఇటు ఈడీ నుంచి కాని అటు ఎమ్మెల్యే దన్‌సింగ్ నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన జారీ కాలేదు. రూ. 1,392 కోట్ల విలువైన మనీలాండరింగ్ విచారణలో భాగంగా మెటల్ ఫ్యాబ్రికేటింగ్ కంపెనీ అలైడ్ స్ట్రిప్స్ లిమిటెడ్ , దాని ప్రమోటర్లు మొహిందర్ అగర్వాల్, గౌరవ్ అగర్వాల్ మరికొంత మంది నివాసాల్లో కూడా బృందం సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. హర్యానాలో బహదూర్‌గఢ్, రేవారీ, మహేంద్రగఢ్, గుర్గావ్‌లతో పాటు మొత్తంగా 15 ప్రాంతాల్లో ఈడీ ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా రావు దన్‌సింగ్ కుమారుడు ఏఎస్-ఎల్ కంపెనీ నుంచి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోగా ఆ మొత్తం మాఫీ అయినట్లు వెలుగులోకి వచ్చింది. ఇదిలా ఉంటే మహేంద్రగఢ్ ఎమ్మెల్యే రావు దన్ సింగ్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి ధరంవీర్ సింగ్ పై ఓడిపోయారు. ఈ నియోజకవర్గం నుంచి ధరంవీర్ సింగ్ హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. మహేంద్రగడ్ నియోజకవర్గంలో రెండు రోజుల క్రితమే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటించి వెనకబడిన వర్గాల వారికోసం ఏర్పాటు చేసిన సమ్మాన్ సమ్మేళన్ సమావేశంలో పాల్గొన్నారు. అమిత్ షా సమావేశంలో ప్రసంగించిన రెండ్రోజులకే ఈడీ దాడులు చేయడం చర్చనీయాంశమైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆదర్శ్ కోఆపరేటివ్ సొసైటీ స్కామ్‌లో ఎమ్మెల్యే రావు దన్ సింగ్ కుటుంబం పేరు ఈడీ విచారణలో ప్రధానంగా వినినించింది. 2019లో జైపూర్ బ్రాంచ్ ఈడీ ఈ కేసును విచారణకు స్వీకరించింది. హర్యానాలోని రేవారీ, మహేంద్రగఢ్, నార్నాల్ ప్రాంతాల్లో ఓ కంపెనీ పేరుతో భూమిని కొనుగోలు చేసినట్లు ఈడీ విచారణలో బయటపడింది. ఈ కేసుతో 100 మందికి పైగా సంబంధాలున్నట్లు ఈడీ వెల్లడించింది. ఈ క్రమంలోనే దన్‌సింగ్ కుమారుడు అక్షత్ రావుకు కూడా సంబంధం ఉన్నట్లు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రావు దన్ సింగ్ లేదా అతని కుటుంబ సభ్యులపై ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు ఎలాంటి కేసులు లేవు. తన కొడుకు పై ఉన్న కేసును కూడా మూసివేసినట్లు తెలుస్తోంది. ఒక కంపెనీతో జరిగిన లావాదేవీల్లో భాగంగా ఈడీ విచారణ చేయగా వచ్చిందే తప్పితే... స్కామ్‌కు తన కొడుకుకు ఎలాంటి సంబంధం లేదని దన్‌సింగ్ చెప్పుకొచ్చారు.

# భారతదేశంలో పురాతన కాలం నుండి వాస్తును అనుసరిస్తున్నారు.



అందమైన మరియు శుభప్రదమైన ఇంటిని నిర్మించడానికి కొన్ని ప్రమాణాలు అనుసరించబడతాయి. ఈ సిఫార్సులను వాస్తు అంటారు. ఇప్పుడు చాలా మంది వాస్తు ఆధారంగా ఇళ్లు కొంటున్నారు. కాబట్టి మీరు మీ ఇంటిని మంచి ధరకు త్వరగా విక్రయించాలనుకుంటే, కొన్ని మార్గదర్శకాలను అనుసరించండి. ప్రధాన ద్వారాన్ని మార్చండి: ప్రతి ఇంటిలో ప్రధాన ద్వారం చాలా ముఖ్యమైన లక్షణం. వాస్తు శాస్త్రంలో దీనిని ప్రిన్సిపాల్ ప్రవేశ్ థావర్ అంటారు. అందువల్ల, ప్రధాన ద్వారం ఉత్తరం, తూర్పు లేదా ఈశాన్య దిక్కులకు ఎదురుగా ఉండటం అదృష్టమని భావిస్తారు. అందువల్ల, ఎవరైనా విక్రయించాలనుకునే ఇంటి ప్రధాన తలుపును ఫిక్స్ చేయడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు ఇది ఖచ్చితంగా కనిపిస్తుంది. ఇంట్లో శుభ్రత పాటించడం: వాస్తు శాస్త్రం ప్రకారం, ఇంట్లో శుభ్రత చాలా ముఖ్యం. ఎందుకంటే మురికిగా ఉండే ఇల్లు చెడు శక్తిని ఆకర్షిస్తుంది కాబట్టి, ఇల్లు కొనాలనుకునేవారు చూసేటప్పుడు దానిని ఇంటిని శుభ్రంగాఅందంగా ఉంచాలి. పర్ఫెక్ట్ లైటింగ్: ఇంట్లో సరైన లైటింగ్ ఉండటం చాలా ముఖ్యం. రోజంతా సూర్యకాంతి ఇంట్లోకి వచ్చే ఇళ్లంటే అందరికీ ఇష్టం. అది అందుబాటులో లేకపోతే, కృత్రిమ లైటింగ్ ఉపయోగించవచ్చు. మంచి లైటింగ్ ఇంటి సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది కొనుగోలుదారులను కూడా ఆకర్షిస్తుంది. మొక్కల ప్రాముఖ్యత: వాస్తు శాస్త్రంలో మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇంటి లోపల ఆరుబయట పచ్చని మొక్కలను పెంచడం వల్ల మంచి శక్తిని పొందవచ్చు. ఇది ఇంటి రూపాన్ని కూడా మెరుగుపరుస్తుంది. రంగుల ఎంపిక : వాస్తు శాస్త్రంలో రంగులు చాలా ముఖ్యమైనవి. తెలుపు, లేత నీలం, లేత ఆకుపచ్చ లేదా పింక్ వంటి ప్రకాశవంతమైన , సంతోషకరమైన రంగులను ఉపయోగించండి. ఈ రంగులు సానుకూల శక్తిని రేకెత్తిస్తాయి మరియు గృహ కొనుగోలుదారులను మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. టాయిలెట్ ,బాత్రూమ్ : వాస్తు శాస్త్రం ప్రకారం, టాయిలెట్ మరియు బాత్రూమ్ యొక్క స్థానం చాలా ముఖ్యమైనది. అవి ఇంటికి నైరుతి లేదా పడమర దిశలో ఉండాలి. అలాగే, ఈ స్థలాలు శుభ్రంగా ,మంచి స్థితిలో ఉన్నాయని నిర్ధారించుకోండి. వంటగది: వంటగది ఎల్లప్పుడూ ఆగ్నేయంలో ఉండాలి. ఇది సాధ్యం కాకపోతే, వంటగదిని వాయువ్య దిశలో ఉంచవచ్చు. వంటగదిలో సానుకూల శక్తి ప్రవాహం ఇంటి శ్రేయస్సును పెంచుతుంది. కాబట్టి, మీకు ఆరోగ్యకరమైన శక్తి ప్రవాహం ఉన్నప్పుడు ప్రతిదీ మీకు అనుకూలంగా ఉంటుంది. వాసన మరియు ధ్వని: వాస్తు శాస్త్రంలో ధ్వని ,వాసన చాలా ముఖ్యమైనవి. అందువల్ల, మీరు ఇంటి అంతటా ఆహ్లాదకరమైన శ్రావ్యమైన శబ్దాలను సృష్టించడానికి గంటలు లేదా మంత్రాలను ఉపయోగించవచ్చు. ఆహ్లాదకరమైన సువాసనను సృష్టించడానికి సువాసన గల కొవ్వొత్తులను , ఎయిర్ ఫ్రెషనర్‌లను ఉపయోగించండి. ఇది కొనుగోలుదారులు ఇంట్లోకి ప్రవేశించినప్పుడు సానుకూల అనుభవాన్ని ఇస్తుంది.

# సికింద్రాబాద్ - గోవా మధ్య కొత్త బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

ప్రధాని, రైల్వేశాఖ మంత్రికిధన్యవాదాలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

గతంలో ఈ రైలు అవసరంపై రైల్వే మంత్రికి లేఖ రాసిన కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ : తెలుగు రాష్ట్రాలనుంచి గోవా వెళ్లే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా (గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును (17039/17040) ప్రారంభించనుంది. ఈ బై వీక్లీ రైలు బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గోవా నుంచి గురువారం, శనివారం తిరుగు ప్రయాణం అవుతుంది. ఇప్పటివరకు వారానికి ఒక రైలు 10 కోచ్‌లతో సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గుంతకల్‌కు చేరుకుని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 కోచ్‌లతో కలుపుకుని గోవాకు చేరుకునేది. ఇది కాకుండా కాచిగూడ -యలహంక మధ్య వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్లే 4 కోచ్‌లను కలిపేవారు. ఈ 4 కోచ్‌లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ - గోవా మధ్య తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. అయితే సికింద్రాబాద్ - గోవా మధ్య రైళ్లన్నీ 100 ఆక్యుపెన్సీతో వెళ్లడం, చాలామంది సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ...రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఈ ఏడాది మార్చి 16న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. మళ్లీ కేంద్రంలో మూడోసారి మోదీ సర్కారు అధికారంలోకి రావడంతో..ఈ ప్రాజెక్టు విషయాన్ని ఇటీవల రైల్వేశాఖ మంత్రిని కలిసిన సందర్భంగా కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. దీనిపై అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. దీంతో సికింద్రాబాద్–వాస్కోడిగామా (గోవా) మధ్య బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది. త్వరలో ఇది అందుబాటులోకి రానుంది. ఈ రైలు సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బెళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ వాస్కోడిగామా చేరుకుంటుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై జి.కిషన్‌రెడ్డి ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.


# స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం

మోదీతో బ్రిటన్ నూతన ప్రధాని స్టార్మర్ ఫోన్ సంభాషణ




లండన్: భారత్– బ్రిటన్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) ఆచరణలోకి తెచ్చేందుకు సిద్ధమని బ్రిటన్ నూతన ప్రధాని కియర్ స్టార్మర్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీతో శనివారం ఆయన ఈ మేరకు ఫోన్లో చర్చలు జరిపినట్టు బ్రిటన్ ప్రకటించింది. ఆర్థిక బంధాన్ని బలోపేతం చేయడానికి, ఇరు దేశాల ప్రజల వికాసానికి కట్టుబడి ఉన్నామని మోదీ ట్వీట్ చేశారు. వాతావరణ మార్పులు, ఆర్థికాభివృద్ధి అంశాల్లో మోదీ నాయకత్వాన్ని స్టార్మర్ స్వాగతించారని ప్రధాని కార్యాలయం తెలిపింది. 2030 రోడ్‌మ్యాప్‌పై ప్రధానులు చర్చించారని, పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి అంగీకరించారని వెల్లడించింది. త్వరలో భేటీ అవాలని నేతలిద్దరూ నిర్ణయించారు. 38.1 బిలియన్ పౌండ్ల ద్వైపాక్షిక వాణిజ్య భాగస్వామ్యంపై భారత్, బ్రిటన్ 2022 నుంచి సంప్రదింపులు జరుపుతున్నాయి.

# భారత సరిహద్దుల్లో చైనా బంకర్ల నిర్మాణం!




ఢిల్లీ: భారత్‌ను కవ్వించే ప్రయత్నాలు చేస్తోంది చైనా. ఇప్పటికే భారత సరిహద్దులను డ్రాగన్ దేశం అస్థిరపరిచే కుట్రను గత కొన్నేళ్లుగా అమలు చేస్తోంది. అయితే తాజాగా చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ) తూర్పు లడఖ్‌లోని ప్యాగ్యాంగ్ సరస్సు చుట్టుపక్కల అండర్‌గ్రౌండ్ బంకర్లు నిర్మిస్తున్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా కనిపిస్తోందని రక్షణ రంగ నిపుణులు వెల్లడించారు. ఆయుధాలు, ఇంధనం, సైనిక వాహనాల కోసం చైనా ఆర్మీ బంకర్లు నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్యాగ్యాంగ్ సరస్సుకు ఉత్తర వైపు పర్వతాల మధ్య చైనా ఆర్మీ బేస్ సిర్జాప్ వద్ద బంకర్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ బంకర్ల నిర్మాణాలు వాస్తవాధీన రేఖకు కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ప్రస్తుతం ఈ బంకర్లు నిర్మిస్తు్న ప్రాంతంలో 2020 ప్రారంభమైన ప్రతిష్టంభనకు ముందు ఎటువంటి మానవ సంచారం లేదు. 2021-22 మధ్య నిర్మించిన బంకర్లుగా కనిపిస్తున్నాయి. ఈ బేస్‌లో ఆయుధాలు, ఇంధనం, ఇతర సామాగ్రి భద్రపరచం కోసం నిర్మించిన బంకర్లుగా కనిపిస్తున్నాయి. యూఎస్‌కు చెందిన బ్లాక్‌స్కై సంస్థ అందించిన ఉపగ్రహ చిత్రాల ఈ విషయం తెలుస్తోంది. సాటిలైట్ మే 30న తీసినఫొటోలో ఒక పెద్ద బంకర్.. దానికి ఎనిమిది ఎన్‌ట్రెన్స్‌లు. మరో చిన్న బంకర్.. దానికి ఐదు ఎన్‌ట్రెన్స్ ఉ??న్నట్లు స్పష్టం తెలుస్తోంది. అదే విధంగా పక్కనే పలు పెద్ద బిల్డింగ్‌లు, సైనిక వాహనాలతో అనేక షెల్టర్లు ఉన్నాయి. సైనిక వాహనాలను గగనతల దాడుల నుంచి రక్షించుకోవడానికి చైనా ఆర్మీ షెల్టర్లు నిర్మించుకున్నట్లు రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు.. ఇటీవల జరిగిన ఎస్‌సీవో సదస్సు సందర్భంగా ఆస్తానాలో భారత? విదేశాంగ మంత్రి జైశంకర్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భేటీ అయ్యారు. ఈ భేటీలో ద్వైపాక్షిక సంబంధాలపై లోతుగా చర్చించారు. సరిహద్దుల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఇరు నేతలూ తీర్మానించారు. ఇందుకోసం సైనిక, దౌత్య మార్గాల్లో ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపారు.

# దేవుడు తప్ప నన్నెవరూ... తప్పించలేరు: బైడెన్



వాషింగ్టన్: తన ఆరోగ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనలను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ (81) కొట్టిపారేశారు. అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని దేవుడు తప్ప తననెవరూ ఒప్పించలేరని ఏబీసీ ఛానల్ ఇంటర్వ్యూలో అన్నారు. గత వారం రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలో బైడెన్ పదేపదే తడబటడం, ఆగి ఆగి మాట్లాడటంతో ఆయన మానసిక సంతులతపై డెమొక్రాట్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. బైడెన్ వైదొలగాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సర్వేల్లోనూ ఆయనకు ప్రజాదరణ పడిపోయింది. విరాళాలు ఇచ్చే దాతలు కూడా బైడెన్ తప్పుకుంటేనే తమ ఆర్థిక సహకారం కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు. ఒత్తిళ్లు పెరుగుతున్నా బైడెన్ మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదంటున్నారు. ప్రపంచాన్ని నడుపుతున్నానని, అధ్యక్షుడిగా ఉండటానికి తనకంటే మరెవరికీ యోగ్యత లేదన్నారు. మెదడు పనితీరుపై పరీక్ష చేయించుకొని ఫలితాలను ప్రజల ముందు పెడతారా అని ప్రశ్నించగా తాను రోజూ పరీక్ష ఎదుర్కొంటున్నానని బదులిచ్చారు. మూడున్నరేళ్ల పాలనలో తాను ఎన్నో విజయాలు సాధించాననీ, అవి ట్రంప్‌తో గంటన్నర పాటు జరిపిన చర్చ వల్ల వమ్ము కావన్నారు. కొవిడ్ నుంచి అమెరికాను గట్టెక్కించి ప్రపంచంలోనే అత్యంత బలీయ ఆర్థిక వ్యవస్థగా నిలిపానని బైడెన్ తెలిపారు. తన ముదిమి వయసు గురించి చాలా చర్చ జరుగుతోందనీ, కోటిన్నర కొత్త ఉద్యోగాలు సృష్టించడానికి తన వయసు అడ్డురాలేదని పేర్కొన్నారు.

# మతవాద పాలనకు ఎదురుదెబ్బ

## ఇరాన్ అధ్యక్షునిగా సంస్కరణవాది పెజెష్కియాన్

## అతివాద జలిలిపై ఘనవిజయం

## ఖమేనీకి మింగుడుపడని ఫలితం



టెహ్రాన్: ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో సంస్కరణవాదులదే పైచేయి అయింది. కరడుగట్టిన మతవాది సయీద్ జలిలిపై మితవాది, సంస్కరణాభిలాషి మసూద్ పెజెష్కియాన్ ఘనవిజయం సాధించారు. జూన్ 28న జరిగిన తొలి విడత ఎన్నికల్లో ఆరుగురు అభ్యర్థుల్లో ఎవరికీ మెజారిటీ రాలేదు. దాంతో విజేతను తేల్చేందుకు తొలి రెండు స్థానాల్లో నిలిచిన జలిలి, పెజెష్కియాన్ మధ్య శుక్రవారం తిరిగి ఎన్నిక అనివార్యమైంది. శనివారం ఫలితాలు వెల్లడయ్యాయి. పోలైన దాదాపు 3 కోట్ల ఓట్లలో పెజెష్కియాన్‌కు 1.64 కోట్లు వచ్చాయి. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అనుచరునిగా పేరుబడ్డ జలిలి 1.35 కోట్ల ఓట్లు మాత్రమే సాధించారు. దేశ తొమ్మిదో అధ్యక్షునిగా పెజెష్కియాన్ ఎన్నికైనట్టు అంతర్గత మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. ఇరాన్‌పై దశాబ్దాలుగా ఆధిపత్యం చలాయిస్తూ వస్తున్న మతవాద కూటమికి ఈ ఫలితాలు గట్టి షాకివ్వడమే గాక సంస్కరణవాదుల్లో జోష్ నింపాయి. నిజానికి ఈసారి అధ్యక్ష ఎన్నికల ప్రక్రియనే బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిన ప్రజలు శుక్రవారం రాత్రి దాకా జరిగిన ఓటింగ్‌లో అనూహ్యంగా భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం. దాంతో 53 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. తద్వారా ఖమేనీ ఏకపక్ష పోకడలపై ప్రజలు స్పష్టమైన వ్యతిరేకత వ్యక్తం చేశారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఫలితాల వెల్లడి మొదలవుతూనే రాజధాని టెహ్రాన్, పశ్చిమ ఇరాన్‌లోని పెజెష్కియాన్ సొంత నగరం తబ్రీజ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఆయన మద్దతుదారులు, అభిమానులు భారీగా వీధుల్లోకి వచ్చి డ్యాన్సుల సంబరాలు చేసుకున్నారు. దేశాన్ని కాపాడేందుకు ఓటర్లు భారీ సంఖ్యలో బూత్‌లకు తరలారంటూ నినాదాలు చేశారు. పెజెష్కియాన్ ఎన్నికల నినాదమైన 'సేవ్ ఇరాన్' సందేశాలతో సోషల్ మీడియా హోరెత్తిపోయింది. దేశంలో మెజారిటీలపై మైనారిటీల పెత్తనానికి మొత్తానికి తెర పడ్డట్టేనంటూ సంస్కరణవాదులు సంబరపడుతున్నారు. అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మేలో హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలవడంతో ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల ఫలితాలను ఖమేనీ లాంఛనంగా ఆమోదముద్ర వేశాక 30 రోజుల్లో పెజెష్కియాన్ బాధ్యతలు స్వీకరిస్తారు. నాలుగేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్ శాతం పెరగడం వెనక...

నిజానికి ఏళ్లుగా తామెదుర్కొంటున్న పలు కీలక సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఇరానీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఖమేనీ యంత్రాంగం తీరుకు నిరసనగా ఈసారి అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను మూకుమ్మడిగా బహిష్కరించారు. దాంతో తొలి రౌండ్‌లో దేశ చరిత్రలోనే అత్యల్పంగా కేవలం 40 శాతం పోలింగ్ నమోదైంది. అత్యంత మితవాదిగా పేరొందిన పెజెష్కియాన్ అనూహ్యంగా తుది పోరులో బరిలో నిలవడంతో ఆయనకు మద్దతుగా వారంతా భారీ సంఖ్యలో పోలింగ్ బూత్‌లకు తరలారు. పోలింగ్‌కు ముందు నుంచీ పెజెష్కియాన్ ప్రచార సరళికి, 'సేవ్ ఇరాన్' నినాదానికి దేశ యువత బాగా ఆకర్షితులయ్యారు. దాంతో ఆయన ర్యాలీలకు, సభలకు జనం పోటెత్తారు. ఇస్లామిక్ పాలనకు తెర పడాల్సిందేనని యువతతో పాటు విద్యావంతులు కూడా తొలిసారిగా బాహాటంగానే వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. కరడుగట్టిన మతవాది అయిన జలిలి ఇరాన్‌ను ఎప్పటికీ ఏకం చేయలేరని మైకుల సాక్షిగా చెప్పుకొచ్చారు. జలిలిని ఓడించడం ద్వారా నిరంకుశ మతవాద పాలనకు వ్యతిరేకంగా ఇరానీలు స్పష్టమైన తీర్పు వెలువరించారు. ఖమేనీ మతవాద పాలన, హిజాబ్‌ను తప్పనిసరి వంటి కఠినతరమైన సామాజిక నిబంధనలు, ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలను ఎత్తేసేలా అంతర్జాతీయ సమాజంతో చర్చలకు ముందుకు రాని పోకడలపైనా ప్రజలు తమ వ్యతిరేకతను ఓటు రూపంలో స్పష్టంగా వ్యక్తం చేశారంటున్నారు.

హార్ట్ సర్జన్‌పై ఆశలెన్నో...!

69 ఏళ్ల పెజెష్కియాన్‌కు హార్ట్ సర్జన్‌గా దేశవ్యాప్తంగా అపారమైన పేరు ప్రఖ్యాతులున్నాయి. ఆయన ఇరాక్-ఇరాన్ యుద్ధంలో పాల్గొన్న వార్ వెటరన్ కూడా. 16 ఏళ్లుగా పార్లమెంటు సభ్యునిగా ఉన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా, నాలుగేళ్ల పాటు ఆరోగ్య మంత్రిగా కూడా చేశారు. ఆయన భార్య కారు ప్రమాదంలో చనిపోయారు. మళ్లీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ పేరెంట్‌గా పిల్లలను అన్నీ తానై పెంచారు. మతపరమైన మైనారిటీ అయిన అజెరీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడం ఈ ఎన్నికల్లో పెజెష్కియాన్‌కు మరింత కలిసొచ్చింది. ప్రచారం పొడవునా కూతురిని వెంట ఉంచుకోవడం ద్వారా మహిళలకు మరింత స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన చెప్పకనే చెప్పారు. దాంతో పార్టీలకు అతీతంగా ప్రజలు ఆయనకు భారీగా ఓటేశారు.

సవాళ్ల స్వాగతం...

లెక్కలేనన్ని సమస్యలు పెజెష్కియాన్‌కు స్వాగతం పలుకుతున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత దయనీయంగా ఉంది. ఇరుగుపొరుగుతో సంబంధాలు దారుణంగా దిగజారాయి. యెమన్, లెబనాన్ గుండా ఇజ్రాయెల్‌పై సాయుధ పోరుకు ఇరాన్ అన్నివిధాలా సాయపడుతూ అంతర్జాతీయ సమాజం నుంచి మరింత ఆగ్రహం చవిచూస్తోంది. ఆ క్రమంలో గత ఫిబ్రవరిలో అమెరికాతో, అనంతరం ఏప్రిల్లో ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం ముంగిటి దాకా వెళ్లొచ్చింది. ఈ రుగ్మతలకు పెజెష్కియాన్ ఎలాంటి వైద్యం చేస్తారో చూడాలి. అయితే ఆ దిశగా ఇప్పటికే అడుగులు వేస్తున్నట్టు ఆయన స్పష్టమైన సంకేతాలిచ్చారు. దేశ ప్రగతి కోసం ప్రత్యర్థులతో కూడా కలిసి పని చేస్తానని ఫలితాల అనంతరం ప్రకటించారు. "ఎన్నికలు ముగిశాయి. ఇది మనమంతా సహకరించుకుంటూ ముందుకు సాగాల్సిన సమయం. నేను మిమ్మల్ని ఏకాకులను చేయను. మీరూ నన్ను ఏకాకిని చేయొద్దు" అంటూ పిలుపునిచ్చారు. తద్వారా అందరినీ కలుపుకుని పోతానంటూ అతివాద వర్గానికి స్పష్టమైన సందేశమిచ్చారు. అదే సమయంలో, 'ఇరాన్ ఇరానీలందరిదీ' అంటూ పునరుద్ఘాటించడం ద్వారా ప్రజల సంక్షేమానికే ప్రథమ తాంబూలమని చెప్పకనే చెప్పారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు సర్వం సహా చక్రవర్తి అయిన ఖమేనీతో అధ్యక్షునిగా ఆయన సంబంధాలు ఏ మేరకు సజావుగా సాగుతాయన్నది ఆసక్తికరం. ప్రజల తీర్పును అంగీకరిస్తున్నా. దేశ ప్రగతి కోసం పెజెష్కియాన్‌కు మనమంతా దన్నుగా నిలవాల్సిన అవసరముంది.

– ఫలితాల అనంతరం సయీద్ జలిలి

# కెనడాలో ఇళ్ల సంక్షోభం

భారీగా పెరిగిన అద్దెలు.. కొందామన్నా.. అదేమోత

నగరాలకు దూరమవుతున్న వలసదారులు, విద్యార్థులు

కొందరు పొరుగు దేశాలకు.. మరోవైపు పెరిగిన నిరుద్యోగం

29 నెలల గరిష్ఠస్థాయికి సూచీ

కెనడాలో 326% పెరిగిన ఇండియన్స్



న్యూఢిల్లీ, : విద్యార్థులు, వృత్తి నిపుణులకు గమ్యస్థానంగా ఉన్న కెనడాలో ఇళ్ల సంక్షోభం తలెత్తింది. ఇళ్ల అద్దెలతోపాటు లీజుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. పోనీ ఒక ఇల్లు కొనేద్దాంలే! అనుకున్నా అవి కూడా అలానే ఉన్నాయి. దీంతో విద్యార్థులు, వలసదారులు కెనడా శివారు ప్రాంతాలకు తరలిపోతున్నారు. మరికొందరు ఈ అద్దెల ధరలు భరించలేక దేశాన్నే విడిచి పెట్టేస్తున్నారు. ఎక్కువ మంది అల్‌బెర్టా ప్రావిన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. మరికొందరు అమెరికాకు వలస పోతున్నారు. ఇళ్ల ధరలను భరించలేక కెనడాను వదిలేస్తున్న వారి సంఖ్య 28%గా ఉందని ఆంగస్ రీడ్ ఇనిస్టిట్యూట్(ఏఆర్‌ఐ) తన నివేదికలో పేర్కొంది. ఇటీవల కెనడాకు వచ్చిన 39% మంది సహా 42% మంది కెనడాకు చెందిన వారు కూడా అద్దెల ధరలు భరించలేక శివారు ప్రాంతాలకు తరలి పోతున్నట్టు నివేదిక వివరించింది. ఫలితంగా కెనడా ఇమేజ్ ప్రభావితమవుతోందని పేర్కొంది. ప్రధానంగా ఖరీదైన నగరాలుగా పేరున్న వాటిలో ఇళ్ల ధరలు, అద్దెలు కూడా నింగినంటాయి. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం నాటికి ఇళ్ల అద్దెల ద్రవ్యోల్బణం 7.8 శాతానికి చేరింది. దీంతో ఇళ్ల అద్దెలు మండిపోతున్నాయని స్థానికులు తెలిపారు. ఎన్నో ఆశలతో కెనడాకు వస్తున్న వలస దారులు ఇక్కడ నివసించేందుకు సౌకర్యవంతమైన పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నివేదికలోని కీలక అంశాలు ఇవీ..

ప్రస్తుతం ఉన్న ఇళ్ల అద్దెలు పెరగడంతో వాటిని ఖాళీ చేయాలని 28% మంది నిర్ణయించుకున్నారు. గత పదేళ్లుగా కెనడాలోనే ఉంటున్నవారిలో 39 శాతం మంది వలసదారులు ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. ప్రతి 10 మంది కెనడా వాసుల్లో ముగ్గురు ఇళ్ల ధరలు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలైన గ్రేటర్ టొరంటో ఏరియా, మెట్రో వాంకోవర్ నగరాల్లోని చాలా మంది ప్రజలు ఇక్కడి ఇళ్ల అద్దెలు భరించలేక అల్‌బెర్టా వంటి సౌకర్యవంతమైన ప్రావిన్స్‌కు తరలిపోయేందుకు సిద్ధమవుతున్నారు. టొరంటోలోని 44 శాతం మంది నివాసితులు నగరాన్ని వదిలి పెట్టేయాలని నిర్ణయించారు. మరో 22 శాతం మంది కూడా ఇదే ఆలోచనతో ఉన్నారు. వాంకోవర్ నగరంలో నివసిస్తున్న వారిలో 33 శాతం మంది నివాసితులు కూడా ఇళ్ల అద్దెల ధరలు పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర నగరాల కంటే కూడా.. అల్‌బెర్టా, అట్లాంటిక్ కెనడాల్లో పరిస్థితి అనుకూలంగా ఉందని కెనడియన్లు అభిప్రాయపడుతున్నారు. 42 శాతం మంది ప్రజలు పొరుగు దేశాల్లో కొత్త ఇళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎక్కువ మంది అమెరికా సహా ఇతర దేశాలవైపు చూస్తున్నారు. కెనడా దేశీయులు కూడా ఇళ్ల అద్దెలు, లీజుల ధరలు పెరిగిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరిలో 12% మంది ఇతర దేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కెనడాకు వలసదారులు పెరిగిపోయిన కారణంగా ఇళ్ల సంక్షోభం ఏర్పడిందని 44.5 శాతం మంది కెనడియన్లు అభిప్రాయపడుతున్నారు. భారత దేశం నుంచి కెనడాకు వెళ్లిన వారు శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ఒక సంఘంగా ఏర్పడ్డారు. అయితే.. ఏటా వీరి సంఖ్య పెరిగిపోతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కెనడాలో 2013 నాటికి 32,828 మంది ఉన్న భారతీయుల సంఖ్య పదేళ్లలో 2023 నాటికి 1,39,715కి చేరింది. అంటే.. 326 శాతం పెరిగింది. కెనడా అధికారిక లెక్కల ప్రకారం 62,410 మంది అంతర్జాతీయ విద్యార్థులు శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు.

29 నెలల గరిష్ఠానికి నిరుద్యోగం

కెనడా ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఉద్యోగ కల్పన ఒడిదుడుకుల్లో పడింది. గత నెల జూన్‌లో 1400 మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇదేసమయంలో నిరుద్యోగ సూచి 29 నెలల గరిష్ఠాన్ని(6.4%) నమోదు చేసింది. వాస్తవానికి మే నెలలోనే మార్కెట్ నిపుణులు నిరుద్యోగం 6.3 శాతానికి పెరుగుతుందని అంచనా వేశారు. కానీ, వారి అంచనాలు దాటి మరీ నిరుద్యోగం నమోదైంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఉద్యోగ కల్పన కష్టసాధ్యంగా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువతలో నిరుద్యోగ రేటు 0.9 శాతం నుంచి 13.5 శాతానికి చేరిందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు.. నియామకాలపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. ఈ ఏడాది మేలో గంటల ప్రాతిపదికన ఉద్యోగుల వేతనాన్ని 5.2%నుంచి 5.6 శాతానికి పెంచారు. ఈ వేతనాల పెంపు నియామకాలపై ప్రభావం చూపిందని చెబుతున్నారు.

# అయోధ్యలో బీజేపీతో పాటు రామాలయ ఉద్యమాన్నీ ఓడించాం

గుజరాత్‌లోనూ ఆ పార్టీకి అయోధ్యగతే

అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ఓడిపోతుంది

ఇది తథ్యం..

రాసిపెట్టుకోండి: రాహుల్



అహ్మదాబాద్, : అయోధ్యలో బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా.. ఆడ్వాణీ ప్రారంభించిన రామాలయ ఉద్యమాన్ని ఇండియా కూటమి నీరుగార్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లో కూడా బీజేపీకి అయోధ్యలో పట్టిన గతే పడుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ కచ్చితంగా ఓడిపోతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం రాహుల్‌గాంధీ గుజరాత్ పీసీసీ(జీపీసీసీ) కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. "అయోధ్యలో బీజేపీ అభ్యర్థి ఓడిపోతారని ఎవరైనా ఊహించారా.. వారాణసీలో మోదీకి అంతతక్కువ మెజారిటీ వస్తుందనుకున్నారా. అలాగే.. గుజరాత్‌లో కూడా మార్పు రానుంది" అని వ్యాఖ్యానించారు. గుజరాత్ ప్రజలు భయపడవద్దన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభలో చేసిన 'హిందూ' వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు ఇటీవల జీపీసీసీ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. కార్యాలయంలో కొద్ది భాగం ధ్వంసమైంది. ఈ నేపథ్యంలోనే ఆయనశనివారం గుజరాత్‌లో పార్టీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. "వాళ్లు(బీజేపీ) మన ఆఫీసును ధ్వంసం చేశారు. మనల్ని బెదిరించాలని చూశారు. కానీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారి ప్రభుత్వమే ధ్వంసం కాబోతోంది. ఇది తథ్యం. రాసిపెట్టుకోండి" అని అన్నారు. అయోధ్య ప్రజలు మోదీపై ఆగ్రహంతో ఉన్నారని రాహుల్ ఈ సందర్భంగా చెప్పారు. ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూములకు సంబంధించి రైతులకు అక్కడి ప్రభుత్వం ఇంకా పరిహారం చెల్లించలేదన్నారు. మోదీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో తొలుత అయోధ్యలోనే పోటీ చేయాలని భావించారని, కానీ ఓడిపోతారన్న సమాచారం ఉండటంతో ఆ ఆలోచనను విరమించుకొని వారాణసీలో పోటీ చేశారని చెర్టీ కార్యకర్తప్పారు. పాలతో సమావేశం అనంతరం రాహుల్ గాంధీ.. త్ గడిచిన రెండుగుజరామూడేళ్లలో జరిగిన పెద్ద పెద్ద ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబసభ్యులను కలిశారు. రాజ్‌కోట్ గేమింగ్ జోన్ ప్రమాదం, 20222లో మోర్బీ బ్రిడ్జి కూలిన ఘటన, వడోదరలో పడవ మునిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను రాహుల్ కలిసి మాట్లాడారు. వారి సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com